Reg. No. 1118. విడివత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO Editor : S. SAMBHU PRASAD.

Vol 30. Andhra Patrika Madras, Tuesday, 25-5-43 No. 45

ఇటలీపై బాంబులవర్షము

మధ్యధరాప్రాంతాన మిత్రవిమానసంరంభం

లండను, మే 24:—

రాయిటరు ప్రత్యేకవిలేఖరి యిట్లు వ్రాసెను:—

"మధ్యధరాసముద్రములో శత్రువుచేతిలోనున్న ద్వీపములమీదను, యూరోపు మధ్యధరాకోస్తా ప్రాంతముమీదను, ఉత్తరాఫ్రికామీదుండి బయలుదేరు మిత్రవిమాన సమూహముల సంరంభము అనుదినము పెచ్చుపెరుగుచున్నది. ఎంతవరకు వచ్చిన దనగా, నిన్న ఇటాలియనువిమానములు బయటకు వచ్చుటకు సాహసించలేదు. ఒకటి రెండుమాత్రమే అచ్చటచ్చట కనపించెను.

ఇటలీ

దక్షిణ ఇటలీలో సార్డీనియాపన్ని మిత్రసైమానికుల ఆగ్రహమునకు గురియయ్యెను. ఇది బోల్షునిలుచు స్థలము. రైల్వేప్రదేశము కూడ పాడైనది.

కాటంజారోలో ఒక రైలు, బాంబు దెబ్బలకు పూర్తిగా శ్రేలిపోయినది.

గ్రీసువై బాంబులు

మధ్యధరాసముద్రభాగమగు ఏగియను సముద్రములో శత్రువులపై దూరగాములగు బ్రిటిషు విమానములు కసితీర బాంబులు వేసి ఒక వర్తకనావను మరికొన్ని చిన్న నావలను ముంచెను. విమానమునుండి ప్రయోగింపబడిన ఫిరంగిగుండ్లచేత ఒక నావలో పెట్రోలు నిండి యుండిన డ్రమ్ములు పగిలిపోయెను. గ్రీసు సమమటి కోస్తా లేవులోనున్న శత్రువులకు కూడ మంచి శాస్తి జరిగినది.

సిసిలీ

సిసిలీదీవిలో కటేనియా దగ్గర యుద్ధనావలు తోడునడుచుచుండగా పెట్రోలు మోసికొనిపెళ్లు శత్రువులపై బాంబుపడి పెట్రోలు అంటుకొన్నప్పుడు, పచ్చని మంటలు బయలుదేరెను.

దక్షిణ ఇటలీ ఖాళీ?

పౌరులు వెడలిపోవుచున్నారు

జ్యూరిచ్, మే 25:—

సార్డీనియా సిసిలీలనుండియు దక్షిణఇటలీనుండియు ఇటాలియనుపౌరులు వేలకొలది వందలు వెడలిపోవుచున్నారు. రోము పట్టణమును ఇటలీ మధ్యభాగమును చేరుకొనిరి. అచ్చట నాలినంత తిండిలేదు కనుక ఇటలీ ఉత్తరభాగమునకు పోకతప్పదు.

సార్డీనియా

సార్డీనియా వైరుతి ప్రదేశమునకు మిత్రవిమానములు 3 జట్లుగా వచ్చెను. జెనిమోనున్నూ విమానాశ్రయములో శుక్రవారం నాడు మరి 10 శత్రువిమానములు నాశనమైనట్లు ఇప్పుడు లెక్క తేలినది.

కార్లోఫోర్టీ ఇగ్నీషియాలకు నష్టం

కార్లోఫోర్టీమీద నిన్న మిత్రమండలివారి లైట్నింగు విమానములు దృష్టినిలిపెను. ఇగ్నీషియాలోని జింకు కర్మాగారములపైన బాంబులవృష్టి కురిసినది. కార్లోఫోర్టీ రేవుకు విమానాశ్రయమునకు దెబ్బలుతగిలినవి.

పాంటిలేరియా

పాంటిలేరియాపైన అమెరికను విమానములు 5 గంటలలో 3 సార్లు ఎగిరెను. మొదటిసారి కోస్తామీదనున్న ఫిరంగిపంక్తులను రెండవసారి అచ్చటనున్న మూడునావలను మూడవసారి విమానాశ్రయమును ఇష్టము వచ్చినట్లు పాడుచేసెను.

ఇటాలియను ప్రకటన

రోం, మే 24:—

పాంటిలేరియాకును సిసిలీలోని మెస్సీనా పట్టణమునకును మంచిదెబ్బ కలిగినట్లు ఇటాలియను ప్రకటన ఒప్పుకొనుచున్నది.

వాషింగ్టను సంభాషణలు

యూరపుదండయాత్రతో పాటు జపానుపై విజృంభణ

వాషింగుటను, మే 24:—

చర్చిలు రూజువెల్టుగార్లు భవిష్యత్తు యుద్ధతంత్రమును గూర్చిన సంభాషణలను గతరాత్రి ఆదివారం సాగించిరి. తెల్లవారు జాము వరకును ఆ విషయములను మాట్లాడుచునే యున్నారు. కార్యక్రమవిధానంగా లేకుండా రోజంతా చర్చలు నిరంతరంగా సాగించుచునే యున్నారు.

యూరోపువై దండయాత్రతోబాటు జపానుతో యుద్ధం

రూటరు ప్రత్యేకవిలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

రూజువెల్టున్నూ చర్చిలన్నకలిసి సంప్రతించుటవల్ల యూరోపు ఖండంమీద సాగించవలసిన దండయాత్రతోబాటు జపానుతో సాగించవలసిన యుద్ధక్రమం కూడా సందర్భానుకూలంగా నిర్ణయింపబడుచున్నది ఈ సంభాషణల సారాంశములను అధికారప్రముఖులు పరిశీలించి చూడగా యీ క్రందివిషయములు విశదమగుచున్నవి

(1) రష్యాయుద్ధరంగములో అక్షరాజ్యాల సేన 28 డివిజనులు యుద్ధానికి సిద్ధంగా ఉంచబడినది. యూరోపుఖండ పశ్చిమ భాగమునను దక్షిణభాగమునను బ్రిటిషువారు నున్నూ అమెరికావారునున్నూ కలిసి కొంత దండయాత్ర సాగించి శత్రువును నొక్కివేయుటవల్ల రష్యాయుద్ధరంగంలోని ఈ శత్రుసేనలు కొంతభాగము ఇతర రంగాలకు మరల్చబడినయెడల, రష్యనుసేనలు విజృంభించి తీవ్రయుద్ధం సాగించగలవు.

(2) జర్మనీమీదను జర్మను ఆక్రాంతరాజ్యములమీదను మిత్రరాజ్యాల విమానదాడులు హెచ్చింపబడును.

(3) పసిఫిక్కు మహాసముద్రంలో యిప్పుడున్న స్థావరములలోనే ఉండి మిత్రమండలి శత్రువు నెదిరించి అరికట్టుచు, యుద్ధసామగ్రులను ఆయుధసాధనములను ఆ యుద్ధరంగంలోనికి చేర్చుకొనుచుండును. యీ సంవత్సరాంతమునను అచట మిత్రమండలి విజృంభించి శత్రువుపై దండయాత్ర సాగించును.

(4) యూరోపుఖండంమీద తీవ్రంగా దండయాత్ర సాగింపబడుటకు ముందు, అయిరోపాఖండ రాజ్యాలవారిని ప్రబోధించుటకై ప్రచారం విశేషంగా సాగింపబడును.

(5) దండయాత్ర జరిగే ముహూర్తానికి ముందుగానే, అచటి అక్షరాజ్యాల అధికారమును కూలద్రోయుటకు సిద్ధంగాకొన్ని రహస్యకుట్ర సంఘములు తయారుచేసి యుంచబడును.

విలియం ఫిలిప్సుగారు

వాషింగుటనులో సంప్రదింపులు

వాషింగుటను, మే 24:—

రూజువెల్టుగారి ప్రత్యేకదూతగా యిండియాకు వచ్చి వెళ్లిన ఫిలిప్సుగారు అమెరికా యుద్ధ సంబంధమైన చర్చలు చేస్తున్న అధికారులతో ఆంతరంగికముగా సంప్రతించి సంభాషించుచున్నారు. అమెరికా విదేశాంగమంత్రియను కార్డెలు హుల్లు గారితోను, ప్రెసిడెంటు రూజువెల్టుగారితోను, చర్చిలు గారితోను శనివారంనాడు వాషింగుటను నగరంలో కలిసికొని మాట్లాడిరి.

పోపు జగ్మను రాయబారికి దర్శనమిచ్చెను

లండను, మే 24:—

పోపు యీవాళ ఉదయం జర్మను రాయబారి హెన్ డీగో వాన్ బెర్గెన్ గారికి దర్శనమిచ్చి మాట్లాడిరని రోము రేడియో దెలిపెను.

జర్మనీలో డార్ట్‌మండుపై 500 విమానాల దాడి

లండను, మే 24:—

బ్రిటిషు విమానశాఖవారి ప్రకటన:—

"జర్మనీ పశ్చిమభాగమున రూర్ ప్రదేశములో డార్ట్‌మండు పట్టణముమీదకు 500 కన్నను ఇంకా చాలా యెక్కువ బ్రిటిషు విమానములుపోయి గంటలో 2 వేల టన్నుల బాంబులు వేసివచ్చెను. ఆ పారనష్టము కలిగినది.

బ్రిటిష్ నష్టము

బ్రిటిష్ విమానములలో 38 తిరిగిరాలేదు."

మునుపు జర్మనీపై రోజుకు వయ్యి విమానములు పంపి జరిపినదాడులతో దీనిని పోల్చవచ్చును.

వైమానికుల ప్రశంస

బ్రిటిషుబాంబరు విమానదళాధిపతి హాన్స్ గారు బ్రిటిషు వైమానికుల కీక్రింది సందేశము పంపిరి:—

"జర్మనీ పశ్చిమభాగంలోని రూరు రాష్ట్రముపైకిగూడ ఒక్క బ్రిటిషు విమానమైనను రాజాలదని 1939 లో జర్మను విమానశాఖామాత్యులను గోరింగు వీరగములు పలికెను. ఇంతవరకు జర్మనీపై సుమారు లక్షటన్నుల బాంబులు పడవేసి అతని మాట పొల్లుచేసితిమి. రెండవ లక్షటన్నుల బాంబులు పడవేయుటకు ఇప్పటియంత కాలము పట్టదు."

ఆపారనష్టము

మార్చినెలలో క్రుప్సుఫ్యాక్టరీ విధ్వంసమునుండి ఇంతవరకు రూర్ ప్రదేశము విమానదాడులవల్ల పడరాని అగచాట్లు పాలైనది.

ఇంతవరకు యెన్నడు జర్మనీలో ఒక్కసారి దాడిలో 2 వేల టన్నుల బాంబులను వాడియుండలేదు. ఈ ప్రజ్ఞ మాపుటకిదే ప్రథమము.

నిన్నపోయినబ్రిటిషు బాంబరు విమానములలో సగటున ప్రతి నాలుగింజన్లలో మూడు 4 ఇంజన్లవి.

వాతావరణము నిర్మలముగా నుండుటచేత డార్ట్‌మండులో నిన్న రాత్రి బ్రిటిషు వైమానికులకు నదికూడ రోడ్లును స్పష్టముగా కనుపించెను. బాంబుల మూలముగా లేచిన మంటలకు పొగలకు అంతులేదు. బ్రహ్మాండమగు స్థలములు ఫలితంగా 15 వేల అడుగుల ఎత్తువరకు ఒకచోట పొగ ఆవరించెను. మొదట క్రిందనున్న పర్చిలైటు కాంతుల మొత్తములు బ్రిటిషు వైమానికులపై ప్రసరింప జొచ్చెను గాని పైమంటి కొన్ని బాంబు పడిన తర్వాత కాంతికిరణములు ఒక్కటొకటి మాత్రమే కనుపింపనొడగెను. బాంబుదెబ్బలకు పర్చిలైట్లు బ్రద్దలై యుండెను.

డార్ట్‌మండు డ్యూస్ బర్గులమీదను, ఇతర జర్మను నగరములమీదను మిత్రవిమానములవత్తిడి హెచ్చునని విమానదళ శాఖ యొక్క పార్లమెంటుకీ కార్యదర్శి బాల్డ్వరు గారుచేసిన ప్రకటన ఇంత శ్రీఘ్రములోనే ఫలించినది.

డార్ట్‌మండులోని ఫ్యాక్టరీలకు అపరిమిత మగు నష్టము కలిగియుండును. మే 5 వ తేదీ బాంబులు వేసినపుడును ఇటువంటి ఘోరనష్టమై నగరమునకు తటస్థమై యుండెను.

జర్మను నిరాకరణ

బర్లిను, మే 24:—

డార్ట్‌మండు పట్టణము నిన్న తీవ్రవిధ్వంసమునకు గురియైన సంగతి జర్మనుప్రకటన కూడ ఒప్పుకొన్నది.

లండను, మే 24:—

బ్రిటనుకు ఇంకను క్రొత్తవిమానములను అమెరికా సంయుక్తరాష్ట్రములు పంపుచున్నది.

అనకట్టల బ్రద్దలైన ఫలితము

రూర్ ప్రదేశమున మొయ్నా ఎడర్ ఆనకట్టను ఇటీవల భగ్నమగుటవల్ల అచ్చటి పరిశ్రమలకు నీటిసప్లయి చాలకుండనున్నది.

విద్యుచ్ఛక్తి పరిశ్రమలు గలసార్ బరీయాలనుండి ప్రజలు మొత్తముగా వెడలిపోవుచున్నారని రష్యను రేడియో, సమాచారము తెలియజేసెను.

సెవెస్కు ప్రదేశమున పోరాటము

జర్మను సేనలకు నష్టము

మాస్కో, మే 24:—

ఓరెలుకు 93 మైళ్లనైరుతిగానున్న సెవెస్కువద్ద కనపించిన జర్మనుసేనపై రష్యనులు విజృంభించి రెండు పటాలములను నాశనముచేసినట్లు నేటి సోవియటు ప్రకటనలో కలదు. రష్యాలో జర్మనులకు గల అతి ముఖ్యమైన కేంద్రములలో ఓరెలు ఒకటి. ఓరెలు ఆక్రమణమునకు సెవెస్కు స్వాధీనము తోడ్పడును. కనుక సెవెస్కువద్ద ఈ వేసవికాలములో గొప్పయుద్ధము చెలరేగును. ఈస్థలము యాక్రేను ఉత్తర సరిహద్దుకు సమీపము.

యూక్రేను రంగం

యూక్రేనులో లిసిచాన్స్కువద్ద, తిమ్మాకుండ కొద్దిగానో గొప్పగానో యుద్ధము సాగుచునే యున్నది. 47 జర్మను ఫిరంగులను రష్యనులు పట్టుకొనిరి.

కాకససు రంగం

కాకససు రంగమున నవరాసిస్కుకు ఈశాన్యమున సోవియటు ఫిరంగి సైనికదళము జర్మను స్థావరములను సంధ్యతో ముంచియెత్తెను. కాకససు ఉత్తరభాగమున ఒక గ్రామము సోవియటు వశమయ్యెను. దానిని రాబట్టుకొనుటకు శత్రువు మూడువార్లు తిరుగుదాడి సాగించెను. కాని ప్రయోజనము పొందలేదు. పైగా ఒక సైనికదళమును పోగొట్టుకొనెను.

అట్టూ యుద్ధము

మరికొన్ని స్థలముల ఆక్రమణ

వాషింగుటను, మే 24:—

అమెరికను నౌకాదళశాఖవారి ప్రకటన:—

'జపానుసేన ఇంకను ప్రతిఘటనము చూపుచున్న స్థలముల స్వాధీనమునకై అమెరికను ప్రయత్నము జయప్రదముగా కొనసాగుచున్నది. అట్టి స్థలములు కొన్ని లొంగిపోయెను.

విమాననష్టం

అట్టూ తూర్పుభాగమున 16 జపాను బాంబరువిమానములను 6 అమెరికను విమానములుకాయించి ఐదింటిని కూల్చెను. రెండు అమెరికను విమానములు మాత్రమే నష్టమైనవి."

గ్వెడాలుకెనారు యుద్ధముతో పోలిక

సాలమన్సులో గ్వెడాలుకెనారులో జపానువారు కష్టపడి నిర్మించిన మంచివిమానాశ్రయము అమెరికనుల వశమయ్యెను. అట్టూదీవిలోను యిప్పుడు అట్లే జరిగినది. ఇక్కడ తమ హస్తగతమైన సుదృఢమగు విమానాశ్రయములో అమెరికనులు తమ బాంబరువిమానముల నుంచి దానిని పూర్తిగా ఉపయోగించగలరు.

సార్డీనియాలో నాజీసేనలు

లండను, మే 24:—

జర్మనుసేన లిపుడు సార్డీనియాలో నున్నవని మొదటిసారి జర్మనురేడియో యీ వారం ప్రకటించెను.

హిట్లరు ఇంకా దెబ్బకొట్టగలడు

అట్టూదీవి యుద్ధప్రాముఖ్యం

వాషింగుటను, మే 22:—

అమెరికా యుద్ధప్రచారణశాఖా డైరెక్టరగు ఎలరు దేవిసుగారు సంగ్రామ పరిస్థితుల సమీక్షిస్తూ ఇటుల నుడివిరి.

ఇప్పుడు యుద్ధం విశ్రమించినట్లుగా సందడిలేకుండా ఉంది. ఇటువంటి నిశ్చలావస్థకే హిట్లరు "కార్యారంభ విరామం" అనామకరణం చేశాడు. ఇదివరలో హిట్లరు చెప్పిన యీ మాటకు అర్థమేమనగా ఎవరిమీదనో హిట్లరు ఎదో ఉపక్రమించడానికి తయారవుతున్నాడని అర్థం. కాని, యిప్పుడు ఏర్పడిన యీ విరామావస్థలో క్రొత్త దండయాత్రలను ఉపక్రమించుటకై సన్నాహమును చేయుచున్నది మన పక్షమువారే. గ్రేసు మొదలుకొని నార్వేవరకు ఎక్కడైనా పరే యూరోపుఖండ కోస్తాలో ఎక్కడైనా యీ దండయాత్ర ఉపక్రమింపబడవచ్చును. లేదా ఇంకోచోట నెక్కడైనను ఉపక్రమింపబడవచ్చును. కాని, రష్యాలో జర్మనులకూడా మరొకపర్యాయం దండయాత్రి సాగించుటకు సన్నాహం చేస్తున్నారు. గతసంవత్సరం వారు సాగించినంత ప్రమాణంలో యీ సారి యుద్ధం సాగింపకపోవచ్చును. రెండు సంవత్సరాల క్రిందట జర్మనులు సాగించిన ప్రమాణంలో మాత్రం సాగింపజాలరు. ఏమైనప్పటికీ, హిట్లరుకు ఇంకా లక్షలకొలది సోల్జరులున్నారు. చాలా వేలకొలది విమానాలున్నాయి. కనుక, ఇప్పటికిన్ని తీవ్రంగానే దెబ్బ కొట్టగలడు.

ఈ వారం రష్యాలో పోరాటం జరిగింది. ఉభయ పక్షములున్నూ తమ సైన్యములను నిలవబెట్టుటకై తగిన స్థావరములకోసం పోరాడుచున్నారు. చైనా మధ్యభాగంలో జపానువారు మంచి సైన్యనివహములతోనే దండయాత్ర సాగించారు.

అట్టూదీవిలో యుద్ధం

కాని, అట్టూదీవిలో జరుగుచున్న పోరాటమువిషయములోనే అమెరికావారెక్కువ శ్రద్ధవహించియున్నారు. ఈ అట్టూదీవిలోని జపానుసేన ఒకమూలకు త్రోసివేయబడి నొక్కివేయబడుచున్నది. కొలది దినములలోనే అచటినుండి జపానుసేన పూర్తిగా తొలగింపబడవచ్చునని తోచుచున్నది. అక్కడ దట్టమైన పొగమంచు ఆవరించియున్నది. చలికూడా హెచ్చుగా ఉంది. అందువల్ల మెట్టనేలకు తోడ్పాటుగా పైన విమానములు ఎగురుదుండుటకు సాధ్యమగుటలేదు. అయినప్పటికీ, జరుగవలసిన యుద్ధం అక్కడ సాగుచూనే ఉన్నది. ఇంతవరకు తెలియవచ్చిన వార్తలవలబట్టి అక్కడ యుద్ధంలో కొలది వందలమంది సైనికులకే అపాయములు కలిగినవి. అక్కడ పోరాడుచున్న జపానుసేనకు సహాయార్థంగా జపాను ప్రభుత్వం అచటకు కొత్తసేనలను పంపించుటకై ప్రయత్నం చేయలేదు. కనుక అక్కడ ఉన్న జపాను సేన వివయములో వారు పూర్తిగా ఆశవదలుకొని ఖర్చు వ్రాసికొన్నట్లే భావించవలెను. దానిని బట్టి చూస్తే, రేపు కిస్కా మీదకు మనము దండెత్తినప్పటికీ, అక్కడ ఇంతకంటె హెచ్చుగా ఉన్న జపానుసేనను కూడా జపానువారు ఖర్చువ్రాసికొని వదలుకొనుటకు సిద్ధంగా ఉన్నారని బోధపడుతోంది.

శత్రువుల అసత్యకల్పనలు

అట్టూదీవిలో ఉన్న తమ సేన విషయములో జపానువారు చేసిన పని ఏమిటంటే, అక్కడ అమెరికావారు విషవాయువులను ప్రయోగిస్తున్నారనే ప్రచారంమాత్రం చేశారు. ఇదంతా అసత్యకల్పన. ఈవారంలో జపానువారు రేడియో ప్రచారం ఎక్కువగా చేశారు. అస్ట్రేలియాకు చెందిన ఒక ఆసుపత్రినావను జపానువారి జలాంతర్గామి ముంచివేసినతోడనే, జపానువారి ఆస్పత్రినావలను అమెరికను జలాంతర్గములు ముంచినవనే ప్రచారం సాగించారు. ఈ యుక్తిని హిట్లరుపద్ధరుండియు, గోబెల్సువద్ద నుండియు జపానువాళ్లు నేర్చుకొన్నారు. జర్మను లేదైనా పాడుపని చేయడం సాగించినప్పుడు, ఆ పాడుపనులను ఇతరులు చేస్తున్నారనే ప్రచారం ఎప్పుడూ చేస్తుంటారు.

యామామోటో ఆత్మహత్య చేసికొనెను

కాని, జపానువాళ్లు ప్రచారంచేసిన విషయాలలో అడ్మిరలు యామామోటోయొక్క మరణవార్త చాలా కటువైన విషయంగావుంది. అతడు జపానువారి నౌకాదళానికి సర్వసేనాధిపతి. అతనిమరణ సందర్భకారణములకు జపానుప్రభుత్వం సరిగ్గా సమాధానం చెప్పలేకపోవుచున్నది. ఏప్రిలు మాసంలో జరిగిన ఒక నౌకాయుద్ధంలో ముందుశ్రేణిలోనికి అతడు వచ్చి ఒకయుద్ధవిమానంలోవుండిపోరాటంసాగించుచుండగా మరణించెనని నేడు జపానువారు చెల్లడించారు. ఎప్పుడో ఏప్రిలు మాసంలో జరిగిన దానిని చెల్లడించుటకు వారు ఇంత కాలహరణం ఎందుకు చేశారు? ఏదో ఒక కథ అల్లుకొని వచ్చి చెప్పుటకు మరికొంత కాలం వారు ఆగి బాగా ఆలోచించి చెప్పవలసింది ఎందుచేతనంటే, ఇప్పుడువారు చెప్పేకథలో కొన్ని ఆవకతవకలు కాన్పిస్తున్నాయి. యామామోటో అంతటి నౌకాదళ సర్వసేనాని స్వయంగా ముమ్మొన శ్రేణిలో ఉండి యుద్ధమును నడిపించవలసినంత పెద్ద నౌకాయుద్ధమేదియును ఏప్రిలు మాసంలో జరిగియుండలేదు. అందువల్ల, జపానువారు సంప్రదాయానుసారంగా యామామోటోగారు "హారికిరీ" అనగా ఆత్మహత్యచేసికొన్నారనే అనుమానం వెంటనే కలుగుతోంది.

అమెరికాను లాంగదీసి అమెరికా పార్లమెంటులోనే తాను నిలవబడి అమెరికావారికి సంధిమరతులను తాను నిర్ణయించి అమెరికాచేత సంధిపత్రము వ్రాయిస్తానని యుద్ధారంభంలో యీయామామోటోగారే ఒక ప్రతిజ్ఞాప్రకటన చేసియున్నారు. యుద్ధారంభంలో కొలదిమాసాలు ఇతని ప్రతాపం బాగానే వెలిగింది. కాని, సంవత్సరం క్రిందటికంటె ఇప్పుడు అతని నౌకాదళము అమెరికాకు చాలామారంగా తొలగియున్నది. కనుక, అతడు చేసిన ప్రతిజ్ఞను అతడు చెల్లింపలేక తన చక్రవర్తికి తనకు కూడా అవమానమును తెచ్చిపెట్టకుండ అతడు ఆత్మహత్య చేసికొంటే చేసికొని యుండవచ్చును.

ఆత్మహత్యలు

జపాను అధికారుల కథలు యీ విధంగానే ఉంటాయి. ఇటీవల కొంతకాలం వరకు వారు యీ విధంగా ప్రవర్తించడం లేదు. ఇటీవల జపానుదేశచరిత్రలో ప్రజావిప్లవములున్నూ రాజకీయహత్యలున్నూ చాలా జరిగినప్పుడు, జపాను సేనాను

(4 పేజి చూడుడు)

చైనా ముఖ్యపట్టణముకొరకు యుద్ధము

యాంగ్ట్సీనదీ తీరమున ప్రారంభమైనది

యుయాంగ్వాను శత్రుహస్తగతమైనది

చుంకింగు, మే 25:—

చైనా ముఖ్యపట్టణముకు చుంకింగుకొరకు యుద్ధముప్రారంభమైనదని చెప్పవచ్చును. యాంగ్ట్సీనదీతీరమున గల పట్టణములను పట్టుకొని చుంకింగును చేరుకొనుట జపానువారి కార్యక్రమము. యాంగ్ట్సీనదీతీర పట్టణములలో అగ్రగణ్యమైనదగు ఇచాంగుకు 35 మైళ్ల దూరమున నున్న యుయాంగ్ క్వానును శత్రువు జయించినట్లు నేడు చైనీయ సైనికాధికారవర్గము నలువరచిన ప్రకటనలోకలదు.

ఇచాంగుప్రదేశమునకు చుంకింగు 325 మైళ్ల పడమర. ఇచాంగుకు పడమర బలమైన శత్రుసేన నదిని దాటగలిగెను.

చుంకింగు వంకకు పురోగమనమునకు సుమారు ఆరు శత్రుడివిజనులు సిద్ధమైనవి.





MATRIMONIAL

మల్లీ పెళ్లికి యువకులు కావలెను. వైశ్యులలో బ్రాహ్మణుల్లో యువకులు ఉన్నారు. వివరములకు:— పోస్టేజితో. ఆంధ్ర పునర్వివాహక సంఘం, నుంబూడి. (ఏలూరు) ప. గో.

EDUCATIONAL

స్త్రీలకు క్లాసులు. బెనారస్ హిందూ యూనివర్సిటీ అడ్మిషన్ పరీక్ష. హాస్టల్ వసతులు ఏర్పాటు చేయబడును. ఆంధ్ర మహిళాసభ, మైలాపూరు, మద్రాసు.

బహిష్టు—శీఘ్రగుణంవల్లనైనా, నెలలుతరబడి గానిలబిపోయినదశ "కుమారి" (రిజిస్టర్డు) గ్యారంటీగా, హానిలేకుండా, యథాప్రకారంగా ఋతుస్రావమును చేకూర్చును. సంతానవిరోధానికిగూడా పనిచేస్తుంది. రూ. 3/-, పోస్టేజి 12 అ. వేరు. Mrs. P. DEVEE, F. D. S., (M. A.) Tollygunge, Calcutta. Stockists:-HARRY & SON, 93, China Bazar Road, Madras.

కుష్ఠు, బొల్లి వగైరా మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

సిఫిలిస్

ఎటువంటి మేహవ్యాధికైనను తప్పక పని చేయును. అది వెదురుకొన్ని శుభ్రపరచి క్రొత్తసెత్తురుపట్టించును. ఖరీదు రు. 2-4-0 వి. పి. 0-12-0.

విగోరాల్

కోల్పోయిన జీవశక్తి, జ్ఞాపకశక్తి, బలాన్ని చేకూర్చుతుంది. ఇంద్రియ స్కలనాన్ని నిలిపివేస్తుంది. ఖరీదు రు. 2-10 0 వి. పి. అణాలు 12.

HIMALAYAN RESEARCH LABORATORY, SIRAJGUNJ - BENGAL.

రు. 1000 లు పందెం!

గొప్ప పరిశోధన

ఈ ఉంగరాన్ని ధరించిన వారెవరైనా, తాను తలచిన కార్యం యెంత అసాధ్యమైనదైనా, తప్పక చేయకల్గును. ఎట్టి అపాయం, జబ్బునుండైనా కాపాడుతుంది. దుష్టగ్రహాలు యేమీ చేయలేవు. ఈ ఉంగరాన్ని ధరించిన, విరోధులు కూడా, అప్పులుగాకూరి, ఒక్క క్షణం కూడా విడిచివుండలేకుండురు.

వెల రు. 1-15/- పోస్టేజి వేరు. గుణం లేదని ఋజువుచేస్తే వెల వాపసు యివ్వబడును.

SHRI MAHALAKSHMI JOTISH ASHRAM, Halka No. 22 (A. Pt.) Amritsar. 1 (2-32)

దివ్యమైన తరుణం — గుడ్డ తునకలు —

సిల్కుమిక్సు నెం. 333:- ఇందులో సటిన్, మోరోసిక్, దిల్‌కి-ప్యాస్, అంకాపా తదితరరకాలు కలవు. సరిక్రొత్త డిజైనులు. 1½ గజాలు మొదలు 10 గజాలు. 100 పాసులు రు. 1250/- 50 పాసులు రు. 630/- 20 పాసులు రు. 255/- 10 పాసులు రు. 130/-

మేలురకం మిక్సు నెం. 444:- సూటిసు, మర్టుసుడ్డలు, పాప్లిన్, స్ట్రిప్పు, చెక్కు వగైరా కలవు. పాడవు 2 గజాలు మొదలు 10 గజాలు.

100 పాసులు రు. 700/- 50 పాసులు రు. 360/- 20 పాసులు రు 145/- 10 పాసులు రు. 75/-

కాటన్ మిక్సు నెం. 666:- సూటుసుడ్డలు, చొక్కాసుడ్డలు, లాంగ్‌క్లాతు, జాలి, నూలుబ్లౌంకెట్లు కలవు. 2 గజాలు మొదలు 10 గజాలువరకు వుండును.

200 పాసులు రు. 675/- 100 పాసులు రు. 340. 50 పాసులు రు. 175 20 పాసులు రు. 72/-

ట్రేడ్ మిక్సు నెం. 777 డుబన్, కాశీ, షర్టింగు, లాంగ్‌క్లాతు, జాలి, నూలు బ్లౌంకెట్లు కలవు 1 మొదలు 5 x॥ ల పొడవు.

200 పాసులు రు. 540/- 100 పాసులు రు. 275/- 50 పాసులు రు 140/- 20 పాసులు రు. 58/-

మా:—ప్రతి అర్డరుకును నాణ్యతయందు రకమందును హామీపరచబడును. ఎగుమతి మొత్తము మీ పి. పి. లేక బ్యాంకుద్వారా పంపబడును. అందరికంటెను అధికమైన స్టాకులో సరకులు వున్నవి పంపబడును. కూలిపెట్టు సరకులమీద కూలి మూడవవంతు. కట్టినయెడల ఆర్డరు మీ ఎఫ. ఒ. ఎస్. గా పంపబడును.

VERMA BROTHERS, 6, G. Building, Ambewadi, Girgaon, Bombay 4.

సవామేహం, మేహ పొడలకు



సవామేహము, మేహ పొడలు, మచ్చలు, చర్మరోగములు, కీళ్లనొప్పులు మొదలగు వాటిని ఖండించుటలో నజాయుధం.

20 తులా డబ్బి రు 1-8-0. వి. పి. రు 0-7 0.

పి. శి. ఏ. అంకశవేనీ, ఆయుర్వేదసమాజం, పెరిదేపు, నెల్లూరుజిల్లా.

గంటలపంచాంగం

స్వభాను నం॥ వైశాఖ బ॥ సప్తమి 1943 నం॥ మే 26 బుధవారం

బు॥ స ఉ 12-40 ధనిమ 3-21 వర్జ్యం రా 10-8 ల 11-38 కు.

బు॥ అష్టమి మే 27 గురువారం

సు॥ అ ఉ 10-24 శత మ 1-54 వర్జ్యం గా 8-0 ల 9-31 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను నం॥ వైశాఖ బ॥ సప్తమి

మంగళవారము

నిజాం ఆంధ్రసమస్యలు

సంస్థానాలలో ప్రజాహితోద్యమములకు దినదిన గండంగా వుంటుంది. అట్టిస్థితిలో నిజాంరాష్ట్రము నందలి ఆంధ్రమహాసభ అవాంతరములన్నిటినీ తప్పించుకొనుచు, దినదినాభివృద్ధి గాంచగల్గుట అభినందింపవలసిన విషయమనుటకు సందియము లేదు. దీని కచటి యాంధ్రనాయకులు దూరదృష్టితో పాక్షికసమస్యల నీ సభకు దరిజేరనీయకుండుటయే ప్రధానకారణము; కావదాంధ్రులకును మాతృకయగు ఆంధ్రదేశమునందలి ఆంధ్రమహాసభయందు గూడ పాక్షిక రాజకీయములకు తావు లేదు. అట్టి రాజకీయములకు వివిధవర్గములకు వేర్వేరు సంస్థలు గలవు. నిజాంరాష్ట్రమునందలి ఆంధ్రమహాసభ కూడ ఇట్టిపద్ధతినే అనుసరించుచు, సమష్టిగ ఆంధ్రాభ్యుదయ సాధనమగు విషయములయందే యెక్కువ శ్రద్ధ వహించుచుండు టెంతయు శుభదాయకము.

నిజాంరాష్ట్రి దశమాంధ్ర మహాసభ కధ్యక్షత వహించుచు శ్రీ కొండా వేంకటరంగారెడ్డిగారు నుడివినటుల, ఆంధ్రుల అభ్యుదయము సకుగా నీసభవారు సాధించవలసిన కార్య మెంతయో గలదు. వానిలో ముఖ్యమైనది విద్యాభివృద్ధి. విద్యావిషయములయందు అసలు నైజాము రాష్ట్రమే చాల వెనుకబడియున్నది. అందును ఆంధ్రు లత్యధికముగ గల తెలింగాణాప్రాంతముల స్థితి మరింత హీనముగ నున్నది. ఈ ప్రాంతములలో ఏమాత్రము విద్యాభివృద్ధి నాశించినను, అధికారులు పాఠశాలలసంఖ్య నిప్పటికంటె చాల వరకు హెచ్చించవలసి యుండును. దీనికి, మహిళామహాసభాధ్యక్షురాలగు శ్రీమతి రాణి అలిమేలుమంగ తాయారమ్మగారు సూచించినటుల కేవలము 'సర్కారీ' పాఠశాలలపైననే ఆశపెట్టుకొనక ప్రజలుగూడ 'ఖాస్గీ' పాఠశాలల విరివిగ నెలకొల్పుకొనవలసియున్నది. ఆంధ్రులు ప్రత్యేకమగు తమ భాషను "సంస్కృతి"ని కాపాడుకొని పెంపొందించుకొనుట కిచ్చల అవసరము. అన్ని పాఠశాలలయందును ఉర్దూ భాషద్వారా బోధనము సాగించుటకు ప్రభుత్వము వారిటీవల గావించిన ఉత్తరువు మహమ్మదీయేతరులగు ప్రజల మాతృభాషాభివృద్ధికి ప్రబలమగు ప్రతిబంధకముగ నున్నది. విద్యార్థులు మాతృభాషయందే విద్య నభ్యసింపజేయవలెనను ఆధునిక విద్యాసిద్ధాంతమునకిది విరుద్ధము. అందుచే, "మన రాష్ట్రమందలి బాల బాలికలకు ప్రాథమికవిద్య మొదలు ఉన్నతవిద్యవరకు మాతృభాషద్వారా విద్యాబోధన జరపవలసిన ఆవశ్యకతను ఉత్కృష్టతను ప్రభుత్వము గమనించ దగును" అని శ్రీ కొండా వేంకటరంగారెడ్డిగారు గావించిన హెచ్చరిక అధికారుల హృదయమున కెక్కునని నమ్మెదము. ఈ విషయమై ప్రభుత్వ విధానము సవరింపబడువరకును, వర్ణ, మత, పాక్షిక విచక్షణ లేక ప్రజలందరును ఆందోళన సాగింపవలసియున్నది.

కాని, ఈ దేశమునందలి ఇతర ప్రాంతములలో వలె నిజాముసందు గూడ రాజ్యాంగసమస్యయే ప్రజాహృదయమునంతను కలచివేయుచున్నది. బ్రిటిషు ఇండియాయందు వలెనే అచట గూడ ప్రజలు బాధ్యతాయుత పరిపాలనను గోరుచున్నారు. నైజాం ప్రభువు ఇటీవల ప్రకటించిన అత్యల్ప మగు సంస్కరణలు ప్రజయందెవరిని గూడ సంతృప్తిపరుపలేదు. వీనిని ఆంధ్రమహాసభయే గాక, మహారాష్ట్ర కర్ణాటక మహాసభలు గూడ, అసంతృప్తికరములను కారణముచే నిరాకరించినవి. తుదకు అంజుమాన్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ వారు గూడ వానిని నిరాకరించిరి. అయినను నైజాం ప్రభుత్వ మీ సంస్కరణలనే అమలు జరుపుటకు నిశ్చయించుకొనెను ప్రజా సంస్థలీ సంస్కరణలక్రింద నియమింపబడిన సలహాసంఘముల బహిష్కరించుచున్నవి. ఏపక్షమువారును గూడ ఆమోదింపని ఈ సంస్కరణలవలని ప్రయోజన మేమి? ఈ సంస్కరణల బలవంతముగ నమలు జరుపు ప్రయత్నములవలన ప్రజలలో అసంతృప్తి యధికమై వ్యవహారములు మరింత క్లిష్టమగును. ప్రపంచ దేశముల చరిత్ర లిట్టి నిదర్శనములతో నిండియున్నవి. ఇది ప్రజాపరిపాలనా యుగము. అట్టి యుగధర్మమునుండి ఈ దేశమునందలి సంస్థానము లింత వరకు తప్పించుకొని, నిరంకుశమగు తమ ప్రాత పరిపాలనావిధానములనే పట్టుకొని ప్రాకులాడ ప్రయత్నించుచుండుట విచిత్రము. కాని ఈ సంస్థానములు యుగధర్మమునుండి యెక్కువ కాలం తప్పించుకొనితిరుగజాలవు. కొంతకాలమైన పిదప పరిస్థితులు వత్తిడిచే కంటె తామే తమ రాష్ట్రములలో స్వచ్ఛందముగ నిపుడు బాధ్యతాయుత పరిపాలనను నెలకొల్పుటుచితము గావా.

సరిహద్దు రాష్ట్రంలో మంత్రివర్గం

గవర్నరు నియామకాలు

పెషావరు, మే 25:—

ఈ క్రింది వారిని మంత్రులుగా నియమిస్తూ పశ్చిమోత్తర సరిహద్దు రాష్ట్ర గవర్నరీ రోజున ప్రకటన చేశారు.

(1) గౌ॥ సర్దార్ మహమ్మద్ ఔరంగజేబ్ ఖాన్ ప్రధాన మంత్రి. (2) సర్దార్ అబ్దుల్ రాచ్ నిస్తార్ (3) గౌ॥ సమిన్ జాన్ ఖాన్ (4) గౌ॥ సర్దార్ అజిత్ సింగ్ (5) గౌ. రాజాబహాదూర్ రహిమాన్ గార్లు.

మంత్రులందరూ నేడుదయం ప్రమాణము లాచరించి పదవుల స్వీకరించిరి.

కేంద్ర శాసనసభల జీవితం

మరల ఒకవత్సరం పొడుగింపబడినది

న్యూఢిల్లీ, మే 25:—

భారతప్రభుత్వమువారి రిటులు ప్రకటించిరి:—భారతశాసనసభయొక్కయు స్టేటు కౌన్సిలు యొక్కయు, జీవితాన్ని 1943 అక్టోబరు 1 వ తేదీనుండి మరల ఒకసంవత్సరకాలం గవర్నరు జనరలుగారు పొడిగించారు.

స్టేటుకౌన్సిలు జీవితం ఆసలు 1938 లో ముగిసింది. అప్పటినుంచి మరల సభా జీవితాన్ని పొడిగిస్తూ వచ్చారు. ఇట్టి పొడుగింపుల కిది ఏడవసారి.

నిబంధనలను చేయు అధికారం

గవర్నరు జెనరలు చెలాయించడం క్రమవిరుద్ధం

లాహోరు హైకోర్టులో ఆక్షేపణ

లాహోరు, మే 24:—

డా॥ ఎస్. ఎస్. రుషిగారిని 26 వ నిబంధనక్రింద చెరసాలలో సెక్యూరిటీ ఖైదీలావుంచారు. ఈ రూలు చెల్లదని ఖైదీలు కోర్టువారు తీర్పుచెప్పారు. దీనికి మళ్లీ అప్పీలు కలిగించడానికి గవర్నరు జనరలు వక ఆర్డినెన్సుచేశారు. ఈ ఆర్డినెన్సుకూడా చెల్లదు గనుక రుషిగారిని వదలవలెనని రుషిగారి న్యాయవాది సిక్రీగారు లాహోరు హైకోర్టులో అపీలుచేశారు. దీనిని జస్టిస్ డిన్ మహమ్మదు విచారణ చేయవలెనని న్యాయమూర్తి మహమ్మదు మనకీగారు యీవాళ ఉత్తరువుచేశారు.

నిబంధనలచేయు అధికారం

దే. ర. చట్టం రెండవసెక్షను క్రమవిరుద్ధమైనదని వాదించుచు న్యాయవాది సిక్రీగారిట్లు చెప్పిరి:—నిబంధనలను చేసే అధికారం శాసనసభలకు మాత్రమే వుంది. ఇప్పుడీ అధికారము ఈ రెండవ సెక్షనుక్రింద గవర్నరు జనరలుకు సంక్రమిస్తున్నది. ఇట్టి అధికారం చెలాయించడానికి గవర్నరు జనరలుకు అర్హతలేదు. ఈ అధికారం వక్కరికే వుండాలి. ఆ సంస్థ శాసనసంఘం వక్కటే. ఈ లెజిస్లేటివు అధికారమును గవర్నరు జెనరలు చెలాయించడం 1935 యిండియా ప్రభుత్వచట్టానికి విరుద్ధం క్రిమినలు లాయొక్క ఫోర్సుతో సమానమైన ఫోర్సుగలనిబంధనలను చేసే అధికారమును గవర్నరు జనరలుకు వక్షపరచడానికి దే. ర. చట్టానికి అధికారం లేదు. గనుక దే. ర. చట్టం రెండవసెక్షను న్యాయశాస్త్ర విరుద్ధమైనది అని సిక్రీగారు విన్నవించారు.

ప్రభుత్వన్యాయవాది వాదం

ఈ సెక్షనుప్రకారం గవర్నరు జనరలుకు నిబంధనలను చేసే అధికారము మాత్రమే లభించిందిగాని శాసనాలనుచేసే అధికారము లభించలేదు. నిబంధనలను చేసే అధికారం గవర్నరు జనరలుకు లభించింది గనుక కార్యనిర్వాహక అధికారము గవర్నరు జెనరలుగాని గవర్నరుచే నియమించబడినవారు గాని చెలాయించడం న్యాయశాస్త్రవిరుద్ధంకాదు గనుక రుషిగారిని చెరసాలలో సెక్యూరిటీ ఖైదిగావుంచడం సక్రమమే అని పంజాబు దొరతనంవారి పక్షమున కోర్టులో వసంత కృష్ణ ఖన్నాగారు విన్నవించారు.

ఆగస్టుఅల్లరులలో సరకులనష్టం

రైల్వేఅధికారులు నష్టపరిహారం ఇవ్వవలెను

బెంగాలు వర్తకసంఘం తీర్మానం

కలకత్తా, మే 24:—

ఈ వారం కలకత్తాలో బెంగాలు వర్తక సంఘం (ఛేంబరు ఆఫ్ కామర్సు)వారి సభ జరిగింది. 1942 ఆగస్టులో బీహారులో జరిగిన అల్లరులవల్ల రైళ్లలో పంపబడిన సరుకులలో కొన్నిటికి నష్టం కలిగింది. కొన్ని అసలేపోయాయి. వీటి ఖరీదును రైల్వే కంపెనీవారు వీటిని పంపినవారికి ముజరా ఇయ్యవలెనని యీ వర్తక సంఘంవారు ఇదివరకే రైల్వేకంపెనీవారికి వ్రాశారు. ఈ నష్టానికి మేము బాధ్యులముకాము గనక మేము వీటి ఖరీదును ముజరాయియ్య వీలు లేదు అని రైల్వేకంపెనీవారు వ్రాశారు. దానిని గురించి యీ సభవారీవాళ ఆలోచించారు. రైల్వేకంపెనీవారు ఖరీదును ముజరా యియ్యవలెనని వర్తకులు విడివిడిగా సివిల్‌కోర్టులలో దావాలను చేయవలెను లేదా వర్తకులు విడివిడిగా గాని అందరూ కలిసిగాని యిండియా దొరతనంవారికి దీనిని సరించి వ్రాయవలెను అని యీ సంఘ సభ్యుల కందరికిన్నీ తెలుపడానికి సభవారు నిశ్చయించారు.

శత్రునావలపై దెబ్బ

లండను, మే 24:—

టార్పిడోలు గొంపోవు విమానాలు యీవాళ ఉచ్చిస్థానాను అవలగా ఒక శత్రునావల కొన్నాయిపై దెబ్బతీసెను. ఒక వర్తకనావ మునిగినట్లు నమ్మబడుచున్నది. మరి కొన్నాయిలో 6 వర్తకనావలు 12 శైనాతీనావలు ఉండెను. అవి దక్షిణంవైపు పట్టుయుండెను.

ఇగ్లీషుధాళాలలో బ్రిటిషు నౌకా విమానాలు యీ దినం 6 జర్మను ఈబోట్లలో రెంటిని మునిపినట్లు వినూనమంత్రివర్గ ప్రకటన తెలిపెను.

ఫ్లిట్‌కీలికి ఆవలగా ఆగివారంరాత్రి నౌకావిమానాలు 8 ఈబోట్లపై దెబ్బతీసి వాటిలో కనీసం మూడింటిని మునిపినట్లు అధికారప్రకటన తెలుపుచున్నది. తతిమ్మ బోట్లు ఎక్కువగా నాశమయ్యెనని ఎంచబడుచున్నది.

అరఖాన్ రంగం పరిస్థితిలో మార్పులేదు

మర్తబాన్ సింధుశాఖలో శత్రునావ మునుపు

న్యూఢిల్లీ, మే 24:—

అరఖాన్‌రంగంలో పరిస్థితియందుమార్పు లేకున్నదని నేటి ఇండియా యుద్ధకార్యాలయప్రకటన తెలుపుచున్నది.

ఇటీవల మనపహరాదళ మొకటి శత్రువుతో జరిగిన సంఘర్షణలో తమకెట్టి నష్టం లేకుండా యిద్దరు ఆఫీసర్లు 10 మంది సైనికులు గల ఒక జపానీయ దళమును హతమార్చెను.

మే 23 వ తేదీన బ్రిటిషు ఫ్లైట్లీయు విమానాలజట్టు యేయూలో రైల్వేలక్ష్యాలను బాంబుచేసెను. అన్ని బాంబులు ముఖ్యముగా రైల్వేభవనాలకు బండ్లకు తగిలి పెద్దమంటలు చెలరేగెను.

ఇతర విమానాలు అక్యాబు దీవిలో లక్ష్యాలపై దెబ్బతీసెను. నిన్నరాత్రి మధ్యబర్మాలో శత్రు ఆక్రమిత గ్రామాలపై బాంబులు వేయబడెను. మన విమానాలన్ని భద్రముగా తిరిగివచ్చెను.

శత్రునావ మునుపు

బాంబరువిమానము మే 22 వ తేదీని మర్తబాన్ సింధుశాఖామీద పహరా తిరుగుతున్నప్పుడు రంగూనువైపు వెళ్లుచుండిన రెండు శత్రునావలను చూచెను. ఆ నావలలో పెద్దదానిని మన విమానం సూటిగా బాంబుచేసెను. నావ తగులబడి తరువాత మునిగిపోయెను.

చిట్టగాంగ దాడిలో 17 జపానీ విమానాల నష్టం

మే 21వ తేదీని కాక్సుబజారు ఏరియాపై విమానాన్ని శత్రువులచే కాల్చబడిన 4 శత్రు విమానాలు పూర్తిగా నాశమైనవని యిపుడు నిర్ధారణగా తెలిసెను.

మే 22 వ తేదీని చిట్టగాంగు విమానాశ్రయంమీదికి వచ్చిన శత్రువిమానాలలో రెంటిని విమానాన్ని శత్రువులు కూల్చినట్లు యిపుడు తెలుస్తున్నది. ఆ దాడిలో పాల్గొన్న మొత్తం 31 శత్రువిమానాలు పూర్తిగా నాశమగుటయో లేక కెడిపోవుటయో సంభవించెనని లెక్కలు తేలెను.

స్టాండరు గుడ్డ స్కీము

ఒడంబడిక కుదిరినది

న్యూఢిల్లీ, మే 24:—

స్టాండర్డుబట్టను సంతృప్తికరముగా సరఫరా చేయుటకు ఏర్పాటులు జరుగుచున్నవనియు, రాష్ట్రీయప్రభుత్వ ప్రతినిధులతోను, సంస్థాప్రతినిధులతోను ఈఏర్పాటులుచర్చింపబడుననియు యిటీవల ఇండియాప్రభుత్వమువారి, ఇండస్ట్రీస్, సివిల్ సప్లయిడిపార్టుమెంటువారు ప్రకటన గావించి యుండిరి. ఈ సభ నేడు న్యూఢిల్లీలో గౌ॥ సర్ అజీజుల్ హక్కుగారి అధ్యక్షతన జరిగెను. ఇప్పుడు సూచింపబడిన స్కీము విషయమై ఒడంబడిక కుదిరినట్లును, ఇందుమూలకముగా యిదివరకు కలిగిన యిబ్బందులు తొలగినట్లును తెలియుచున్నది. సాధ్యమైనంత త్వరలో ఈస్కీమును అమలుపరచుటకు ఇండస్ట్రీస్, సివిల్ సప్లయిశాఖవారు చర్య గైకొందురని తెలియుచున్నది.

నాహస్ పాషావట్ల విశ్వాసం

కైరో, మే 24:—

ఈజిప్టు ప్రధాని నాహస్ పాషాగారిపైనను యితరమంత్రులపైనను మక్రం పాషాగారి గ్రంథంలో గావింపబడ్డ ఆరోపణలుగూర్చి జరిగిన 5 రోజుల చర్చ యీవాళ నహస్ పాషాగారి ప్రభుత్వంపట్ల విశ్వాసప్రకటనతో ఆరితేరుముందు. వాఫిస్ పక్షంవారు తమ 188 ఓట్లు ప్రభుత్వపక్షాని కిచ్చిరి. 76 మంది లిబరల్సు, సాడిస్టులు, స్వతంత్ర వాఫికులు ఓటుచేయలేదు. నహస్ పాషాగారి మంత్రివర్గము అధికారంలో నుండునని యిపుడు నిశ్చయమయ్యెను.

పోలండురాయబారిరష్యావదలివచ్చుట

టెహరాన్, మే 24:—

పోలీషురాయబారి యం. రామర్‌గారు తన పరివారముతో స్వేచ్ఛలు టెయినులో క్యుబిషేవుకుండి యిక్కడికి వచ్చిరి. మిత్రదేశాలకు యుద్ధమున విజయము కలుగుటకు సోవియటుసేనలు చేస్తున్న ప్రచండ యుద్ధసన్నాహములకు పోలిషురాయబారి మెచ్చుకొనెను. పోలెండు రష్యాలకు యిపుడేర్పడిన విభేదాలు కూడా త్వరలో సర్దుబాటు అయిపోవుననియే తన అభిప్రాయమని నుడివిరి.

బల్గేరియానుండి యూదులను వెళ్లగొట్టుట

లండన్, మే 22:—

యూదులందరును సోఫియాను మూడు రోజులలో వదలిపోవాలని బల్గేరియా దేశీయ మంత్రి ఘ తీరువు చేశాడని జర్మనురేడియో యీ వారిరాత్రి చెలిపెను. ఆలోగా వెళ్లిపోనివారిని నిర్బంధముగా అధికారులు వెళ్లగొడెదరు.

ఆహారవస్తు మహాసభ

ఇక ఆహారానికి కరువు వుండదా?

న్యూయార్కు, మే 24:—

న్యూయార్కు హెరాల్డు ట్రిబ్యూను పత్రిక యిట్లు వ్రాయుచున్నది:—

ఆహారవస్తు సరఫరా మహాసభలో బ్రిటిష్ వారు వల్లడించిన వ్యవహారధోరణి చాలా ముఖ్యమైనది. బ్రహ్మాండమైన భారీప్రమాణంలో ఆహారపదార్థ సమీకరణము జరుగగలదు. ఇందువల్ల అన్ని దేశాలలోను జాగ్రత్తగా సర్వమైన వస్తువినియోగము జరుగగలదు.

న్యూయార్కు టైమ్సు పత్రిక యిట్లు వ్రాసెను. వస్తువుల కరవు అనేది ఇక ఉండదు.

చికాగో ట్రిబ్యూనుపత్రిక యిట్లు వ్రాసెను:—ఈ ఆహారవిషయిక అంతర్జాతీయ సమావేశములు రహస్యంగా జరుపబడినవి. అమెరికా శాసనసభలోను కాంగ్రెసు సమావేశములకు బదులుగా యీ అంతర్జాతీయ సమావేశములే ఇక వ్యవహారమును నిర్వర్తించుచుండగలవు.

సోవియటుప్రతినిధుల కోరిక

హాట్ స్ప్రింగ్సు, మే 24:—

యుద్ధం సాగిస్తున్న రష్యావంటిదేశానికి యిపుడు అవసరమగు ఆహారపదార్థముల సప్లయిచేయుట గూర్చి ప్రస్తుతం ఆలోచించుట అవసరమనియు, యుద్ధానంతర అవసరములను ఆలోచించుట అవశ్యమైన పనికాదనియు ఆహారపదార్థ సరఫరా మహాసభలో సోవియటుప్రతినిధులు తెలిపిరి. జర్మనుల ఆక్రమణవల్ల పాడైన సోవియటుప్రదేశాలలో ఎట్టిపంటలు లేకుండా ఆహారపదార్థములు లేకున్నవనియు అట్టిస్థలాలలో మళ్లీ పంటలు పండించుటకు ఎక్కువ ధనవ్యయము ప్రయాసయు కాలయాపనకు లోనగావలసియుండుటచే రష్యాకు యిపుడు మిత్రదేశాలనుండి ఆహారపదార్థముల సప్లయి అత్యవసరమని వారు సూచించిరి.

ఫ్రాన్సులో నాజీలహత్య

జర్మనీ అధికారుల ప్రతిక్రియ

లండను, మే 24:—

జ్యూరిక్‌లోని రాయిటరు ప్రత్యేకవిశేష యిట్లు తెలిపెను. లయాన్సులో గతవారం ఫ్రెంచి దేశభక్తులు యిద్దరు జర్మను ఆఫీసర్లను రమారమి సోల్జర్లను చంపి 80 మందికిపైగా గాయాలు కలుగజేసిరని యిక్కడ యీవాళ సమాచారం తెలిసెను. ఈ దుండగాలకు ప్రతీకారముగా జర్మనులు 120 మంది ఫ్రెంచివారిని పట్టుకొనియున్నారు.

మార్సెయిల్సులో సాదా దుస్తులతో నుండిన ఒక పెద్దయిటాలియను ఉద్యోగి ఒక జెట్టిపో ఏజెంటు పలువురు ఇటాలియను సైనికులు చంపబడిరి. ఈ అల్లరుల పర్యవసానముగా 100 మందికిపైగా అరెస్టుచేయబడిరి.

రహస్యఫ్రెంచిరేడియోలు పట్టుకొను యత్నము

రహస్యముగా రేడియోవార్తలు ప్రసారముచేయు యంత్రాలను పట్టుకొనేందుకు జర్మనులు విశేషముగా ప్రయత్నిస్తున్నట్లు లయాన్సునుండి ట్రిబ్యూన్ డజినీవేపత్రిక తెలుపుచున్నది. రహస్యప్రసారస్థలములను తెలిసికోటానికి జర్మనులు మొదట విమానమునుపంపి తరువాత రేడియోయంత్రాలున్న స్థలములు కనుగొనే యంత్రంగల మూడు సాయుధశకటాలు లయోన్సులో సందేహాస్పదమైన చోట్లకు పంపుచున్నారు.

స్టాలినుగ్రాడు ప్రజలసాహస ప్రశంస

మాస్కో, మే 24:—

అమెరికా సంయుక్తరాష్ట్రముల అధ్యక్షులగు రూజ్వెల్టుగారిప్రతినిధియగు జోసెఫ్ డేవిస్ గారు తమకు స్టాలిను ఒసగిన విందు సందర్భమున నుపన్యసించుచు ఇట్లు సలహా యిచ్చిరి:—

"స్టాలిన్‌గ్రాడు నగరమును ఇప్పుడున్నట్లు చోట తిరిగి నిర్మించరాదు. ఇచ్చట సోవియటుసైకులు చూపిన పరాక్రమమును నుందుతరములవారు గ్రహించుటకునీలుగా ఈ చోటును ఖాళీగానుంచుట ఉత్తమము. కావలసినచో వాల్గానదీతీరముమీద ఇరవై 5 మైళ్లదూరమున ఒక పట్టణమును సృష్టించవచ్చును."

స్వతంత్ర ఫ్రెంచిజాతీయకమిటీసభ

లండను, మే 24:—

ఫ్రెంచి విదేశ్య విషయమున జనరలు డీగాలుగారు యిటీవల గావించిన సూచనను ఆలోచించుటకు స్వతంత్ర ఫ్రెంచి జాతీయ కమిటీ యీవారం ఉదయము సమావేశమయ్యెను. జనరలు కాట్రూగారు హాజరైరి. కమిటీవారు డీగాలు సేవాని సూచన అంగీకరించే యుపుల డీగాల్ సేవాని బహుశా వెంటనే ఆల్జీర్సుకు పంపెదరు.

మిత్రమండలిలో ఐక్యతకు సాధనం

3-వ ఇంటరు నేషనలు రద్దుకు కార్డెలు హాల్‌గారి సంతృప్తి

వాషింగ్టను, మే 24:—

అమెరికా ప్రభుత్వ కార్యదర్శి యగు కార్డెలుహాల్లుగారు నేడు యిట్లు చెప్పిరి. రష్యాలోనున్న అంతర్జాతీయ కమ్యూనిస్టు సంఘమును రష్యాప్రభుత్వం రద్దుచేయుట వల్ల మిత్రరాజ్యాలలో అత్యవసరంగా వృద్ధి కావలసిన ఐకమత్యం వృద్ధియగుటకు అవకాశ మేర్పడుచున్నది. అందుమూలంగా యుద్ధంలో విజయం పొందగలము. అంతేగాక, యుద్ధానంతర వ్యవహారములనుకూడా సులభంగా పరిష్కరించగలము.

న్యూయార్కు టైమ్సు వ్యాఖ్య

న్యూయార్కు, మే 24:—

న్యూయార్కు టైమ్సు పత్రిక యిట్లు వ్రాయుచున్నది:—

అంతర్జాతీయ కమ్యూనిస్టు సంఘమును రద్దుచేయడం ఈ మహాసంగ్రామ ఫలితంగా జరిగిన గొప్ప విశేషం. మిత్రరాజ్యాల విజయమునకు ఇది చాలా సహాయకారి. రష్యను సేనల శౌర్యసాహసము యెంత అత్యద్భుతవిశేషమైనా, యీ కమ్యూనిస్టు సంఘమును రష్యాప్రభుత్వం రద్దుచేయడం కూడా అంతటి అద్భుత విశేషమే. రష్యను జాతియే అద్భుతమైనది. ఈ కమ్యూనిస్టు సంఘమును రష్యనుప్రభుత్వం మనఃస్ఫూర్తిగానే రద్దుచేసియుండినయెడల మిత్రరాజ్యాలకుగల పరస్పరానుమానములు తొలగిపోయి అన్యోన్య మైత్రి వృద్ధికాగలదు. ఈ సంఘమును రద్దుచేయుచు రష్యా ప్రభుత్వం ఉత్తరువు జారీచేసింది.

ఈ వుత్తరువును అమలుజరుపుటవల్ల కలిగే ప్రత్యక్షఫలితములనుబట్టి అంత్య పర్యవసానం నిర్ణయమగుకాగలదు.

యం. యన్. రాయిగారి అభిప్రాయం

డేరాడూను, మే 25:—

రష్యాలోని అంతర్జాతీయ కమ్యూనిస్టు సంఘ సంస్థాపకులలో నొకరగు యం యన్. రాయిగారు యీ క్రిందివిధంగా ప్రకటించిరి:

ఈ సంఘముయొక్క ప్రారంభ ప్రతిష్ఠాపకులలో నేనొకడను. ఈ సంఘము రద్దుచేయబడినట్లుగా నిన్న మాస్కో రేడియో నుంచి చెప్పగా విన్నాను. నేను నిజంగా అందుకు చింతించకలసినదే. మార్క్సిస్టుసిద్ధాంతమును ఆమోదించినవాడనగుటచేత యీ అంతర్జాతీయ సంఘము ఒక కేంద్రసంఘముగా పనిచేయడం ఎప్పటికైనా ఆగిపోవలసిందే. యుద్ధం ప్రారంభమైనప్పుడే ఆగిపోయింది. జర్మనీతో రష్యాప్రభుత్వం ఎప్పుడు అనాక్రమణపత్రమును వ్రాసికొనెనో అప్పటినుంచిన్నీ ఇది వక అంతర్జాతీయ సంఘంగా పనిచేయుట చాలించినది. నేను అదిలాంఛనంగా రద్దుచేయబడినది. ఈ లాంఛనార్థమైన రద్దు ఉత్తరువు కూడా ఎన్నడో జరిగియుండవలసినది. ఇప్పుడు చాలా ఆలస్యంగా జరిగింది.

కావింగువై మిత్రవిమానాలు

వాషింగుటను, మే 24:—

న్యూబ్రిటనులోని గాస్మటా విమానాశ్రయమునైనను న్యూబిర్లాండులోని కావింగు విమానాశ్రయమునైనను మిత్రవిమానములు దాడి గావించివచ్చెను. గాస్మటాలో విమానములను విడిపరచియుంచు ప్రదేశము మండిపోయినది.

మొత్తం నూరుమంది హార్పులను ఉరితీశారు

కరాచీ, మే 24:—

గతవారాంతంలో సింధులో సుక్కూరు నెర్రసాలలో మళ్లీ నలుగురు హార్పులను ఉరితీశారు. సింధులో సైనికశాసనం అమలులోకి వచ్చినతరువాత సైనిక న్యాయస్థానాలవారు యీ నలుగురితోను కలసి మొత్తం 100 మంది హార్పులకు ఉరిశిక్ష వేశారు. వీరిని నూరుమందినికూడా ఉరితీశారు. సింధులో ఉత్తరజిల్లాలలో బందిపోట్లను జరిపినందుకు వీరికి నలుగురికిన్నీ కూడా సైనిక న్యాయస్థానంవారు ఉరిశిక్ష వేశారు. అందువల్లనే వీరిని ఉరితీశారు.

నెక్యూరిటీ ఖైదీల విడుదల

వార్ధా, మే 24:—

బనరాజు ఫోర్టకీల యన్సె

రితు - దేని

ఏ కారణంవల్లనైనా నలిపివేయబడిన జుట్టుప్రదేశాన్ని 6 నిముషాలలో సహజస్థితికి తీసుకువస్తుంది. నూ. 2/- పంపినవారికి "ఉచితము" దరఖాస్తుదారుడు కోరితే నూ. 3/8. తాత్కాలికం రూ. 2/- వి. పి. ఖ. 11 ఆకరం. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి. విదేశాలవారికి వి. పి. ఖ. పంపబడదు.

Kaviraj S. K. Chakravorty, F.D.S.
(M. A.) Sirajganj, Bengal.

ఉచితము

నెలకు రూ. 775/-లు గణించుకోండి

నెలకు రూ. 775/-లు గణించుకోవాలని ప్రలోభాలం పుంటే, మా రియల్ ఫ్రెంచినోట్లు ఏజన్సీని సంపాదించుకోండి 6 తులాల ఫ్రెంచినోట్లు ఒకజత ఫ్యాన్సీగా జాలు, ఒకజత చెవిపోగులు, కొత్తమోస్తరు ఉంగరాలు రెండు జాంపులుగా పంపబడును. ఉపయోగించుకొనుట. [illegible] ఉదయం. [illegible] A(2-85)

THE ALLIED TRADERS,
(A. P.) P. B. 201, Lahore.



కారణం:
రకానికి, రుచికి, సువాసనకు, అధిక ద్రవానికి, యివి అసమానములు.

మిగత వివరములకు మెయిల్ ఆర్డరులకు దిగువ అడ్రసుకు వ్రాయండి.

వరసూస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ
హెడ్డాఫీస్, సేలం.
MNK-14-TG.



శాంతిఔషధాలు, తణుకు పి॥ గో॥ జిల్లా.
సోల్ ఏజంట్సు:
శ్రీ కృష్ణా జనరల్ స్టోర్సు, తణుకు.

చౌకబట్టల ఉత్పత్తికి నూలు ధరల కంట్రోలు అవసరం

స్టాండర్డ్ క్లాత్ పట్ల ప్రభుత్వ వైఖరికి అసమ్మతి

రాష్ట్రీయ నేత పారిశ్రామిక కార్యవర్గం తీర్మానము

నిడుబ్రోలు, మే 22:—

మొన్నటిదినం భట్టిప్రోలులో శ్రీ ఆకుపాటి లక్ష్మయ్యగారి భవనమందు నెన్నరాష్ట్రీయ నేతపారిశ్రామికుల సంఘ కార్యవర్గ సమావేశము శ్రీ దాసుల రమాకాంతరావుగారి అధ్యక్షతను జరిగెను. సభికులందరు పాల్గొన శ్రీ కొడాలి బసవరాజుగారు (నరసన్నపేట), శ్రీ ఇనుమక్తి వీరభద్రరావు, కర్రా మావుళ్లయ్య (రాజమండ్రి), శ్రీ నలిగేటి రామయ్య (బెజవాడ), శ్రీ పోలవ అమ్మయ్య, రావు సంకట్రాయగంగాధరు (పేటేరు) శ్రీ ప్రగడ కోటయ్య, శ్రీమతి నోగిశెట్టి భారతీదేవి గార్లు (నిడుబ్రోలు), శ్రీ ఆకుపాటి రంగనాయకులుగారు (ఈపూరుపాలెం) హాజరైనారు.

యింతవరకును చేతిమగ్గములపై చౌకబట్టనుమాత్రమే తయారు చేయించెదమని చెప్పుచూపచ్చిన మద్రాసు ప్రభుత్వమువారు తమ నిర్ణయమును మార్చుకొని ఈ రాష్ట్రములో మిల్లు స్టాండర్డుడ్డను ప్రచారమొనర్చుటకు సంకల్పించియున్న మద్రాసు ప్రభుత్వమువారి నిర్ణయమునగూర్చి దీర్ఘముగా చర్చించిన తరువాత యీదినపు ముఖ్యమైన తీర్మానమును గావించిరి.

స్టాండర్డ్ క్లాత్ - ప్రభుత్వవిధానం

"కేంద్ర ప్రభుత్వమువారి మిల్లు స్టాండర్డు క్లాత్ ప్రణాళికవలన చేనేత పరిశ్రమకు నష్టములకలుగుచుండనే కారణముతో యింతవరకునూ ఆ ప్రణాళికను అమలుపరచుటకు అంగీకరించని, మద్రాసు ప్రభుత్వమువారు, నేతిమగ్గములపై కావలసినంత చౌకబట్ట తయారుకావాలదని సాకుచెప్పి, తమ నిర్ణయమును వెంటనే మార్చుకొని, మిల్లు స్టాండర్డు క్లాత్‌ను యీ రాష్ట్రములో ప్రవేశపెట్టనున్నందులకు వారి చర్యయెడ యీ సంఘమువారు తమ అసమ్మతిని ప్రకటించుచున్నారు.

మద్రాసు ప్రభుత్వమువారు ముంగురిగ్గ యించియున్నటుల మిల్లు స్టాండర్డు క్లాత్‌ను వదలి చేతిమగ్గాలపై చౌకబట్టను తయారు చేయించుటవలనను యీ సంఘమువారు అభిప్రాయపడుచూ, ప్రభుత్వమువారు దేశములో బట్టలధరలను తగ్గించి, పాటకజనానికి సహాయం చేకూర్చాలనే యుద్దేశ్యము కలిగివుంటే, అది స్టాండర్డు లేక చౌకబట్టవలన నెరవేరజాలదనియు, నూలుధరల కంట్రోలువలన మాత్రమే నెరవేరగలదనియు, ప్రభుత్వమువారికి యీసంఘమువారు తెలియపర్చుచున్నారు." (స్వ. వి.)

శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రిగారికి సన్మానం

కొల్లూరు, మే 22:—

కడచినవారం శ్రీ వాకాటి సంజీవశెట్టిగారి ఆహ్వానంపై జిల్లాబోర్డు అధ్యక్షులు పానకాల గోవిందరెడ్డిగారి అధ్యక్షతను ఒక సారస్వతసభ జరిగెను. అందు శ్రీ వాకాటి సంజీవశెట్టిగారు, శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రిగారికి వెయ్యిన్నూట పదహారు రూపాయలనిచ్చి సన్మానించిరి. ఈసందర్భమునే సంజీవిశెట్టిగారు సంస్కృత కళాశాలకు ఒక ఎకరంభూమి దానముగ నిచ్చిరి. (స్వ. వి.)

కొత్తచెఱువుపశువులపరవ ఆపుదల

పెనుకొండ, మే 22:—

ఈ తాలూకా, కొత్తచెఱువు గ్రామమున, యీ నెల 19 వ తేదీనుండి 10 దినములు పశువులపరవ జరుగవలసియుండెను. కాని, యీ ప్రాంతమునందు ముఖ్యముగా యీ తాలూకాయందు పశువులకు రోగములు సంభవించుచుండుటవల్ల, పై పరవ యీ సంవత్సరము ఆపుదల చేయబడినది. (స్వ. వి.)

శ్రీ॥ శ్రీ॥ వి. సి. జానుగారు

గుంటూరులో ఆకస్మికమరణం

గుంటూరు, మే 23:—

నిన్న మధ్యాహ్నము హఠాత్తుగా గుండెజబ్బుచే గుంటూరు కళాశాల ప్రిన్సిపాలు శ్రీయుత వి. సి. హెచ్. జానుగారు తమ స్వగృహములో మరణించుటవలన ప్రాయుటకు మిక్కిలి చింతిల్లుచున్నాము.

వారు నిన్న ప్రాతఃకాలమున కాలేజీకు వెళ్లుటకు వచ్చి, తమ ఇంటికి వెళ్లి పడకొందామని పడుకొనుచుండగా ప్రవాహంలో కొట్టుకొనిపోయారు. అక్కడ బట్టలను ఉతుకుతూవున్న చాకలివారందరును అబ్బట్టల నన్నిటిని అక్కడనే వదిలేసి తమప్రాణాలను దక్కించుకోవడంకోసం పారిపోయారు. మరికొంతమంది మనుష్యులు కొట్టుకొనిపోవుచుండే పల్లపుగుంట వారిని కాపాడారు.

ఇదివరకు యే సంవత్సరంలోను కూడా వైశాఖమాసంలో కృష్ణానదికి యీ రీతిగా వుండలేదు. ఈ సంవత్సరం రెండు నెలలు ముందుగానే కృష్ణాడెల్టాలోని అన్నిభాగములలోను ఇప్పుడే సాగుబట్లు జరగడానికి అవకాశం కలిగింది. కృష్ణానది ఆవలట్టు ఎక్జిక్యుటివు యింజనీరు చెప్పాడు.

మదరాసు గవర్నమెంటు చీఫు ఇంజనీరు రావుబహదరు ఎన్. గోవిందరాజ అయ్యంగారు రాజమహేంద్రవరంనుంచి యీవారళ బెజవాడ ప్రాద్దున్న వచ్చారు. వీరు యీనెల 27 వ తేదీవరకూ బెజవాడలోనే వుంటారనన్నీ వీరు బుడమేరు ప్రాజెక్టును తణిఖీ చేస్తారనన్నీ తెలిసింది. (ప్ర. వి.)

కృష్ణానదిలో ప్రమాదం

ముగ్గురు మనుష్యులు కొట్టుకుపోయిరి

బెజవాడ, మే 25:—

కృష్ణానదిలో హఠాత్తుగా నిన్న (24) పొద్దున్న నేకువజామున చాకలిజాతికి చేరిన స్త్రీ లిద్దరును మరి ఒకయన్ను మన్నుగు మనుష్యులు కృష్ణానదిమీద కట్టబడిన రైల్వే వంతెనకిందనుంచి ప్రవాహంలో కొట్టుకొనిపోయారు. అక్కడ బట్టలను ఉతుకుతూవున్న చాకలివారందరును అబ్బట్టల నన్నిటిని అక్కడనే వదిలేసి తమప్రాణాలను దక్కించుకోవడంకోసం పారిపోయారు. మరికొంతమంది మనుష్యులు కొట్టుకొనిపోవుచుండే పల్లపుగుంట వారిని కాపాడారు.

ఇదివరకు యే సంవత్సరంలోను కూడా వైశాఖమాసంలో కృష్ణానదికి యీ రీతిగా వుండలేదు. ఈ సంవత్సరం రెండు నెలలు ముందుగానే కృష్ణాడెల్టాలోని అన్నిభాగములలోను ఇప్పుడే సాగుబట్లు జరగడానికి అవకాశం కలిగింది. కృష్ణానది ఆవలట్టు ఎక్జిక్యుటివు యింజనీరు చెప్పాడు.

మదరాసు గవర్నమెంటు చీఫు ఇంజనీరు రావుబహదరు ఎన్. గోవిందరాజ అయ్యంగారు రాజమహేంద్రవరంనుంచి యీవారళ బెజవాడ ప్రాద్దున్న వచ్చారు. వీరు యీనెల 27 వ తేదీవరకూ బెజవాడలోనే వుంటారనన్నీ వీరు బుడమేరు ప్రాజెక్టును తణిఖీ చేస్తారనన్నీ తెలిసింది. (ప్ర. వి.)

కృష్ణా జిల్లాబోర్డు

ఉపాధ్యాయులను తగ్గింపకూడదని ప్రభుత్వ నిర్ణయము

విద్యపన్ను హెచ్చింపవలెనను సూచన

బందరు, మే 25:—

1943-44 సంవత్సరపు కృష్ణాజిల్లా బోర్డువారి ప్రాథమిక విద్యాబడ్జెటును ప్రభుత్వంవారు తిరిగి పంపివేసిరి. ఉపాధ్యాయులను తగ్గింపవలెనని బోర్డువారు గావించిన సూచనను ప్రభుత్వమువారు నిరాకరించి అందుకబడులు విద్యాపన్నును రూపాయకు 4½ పైసలవరకు హెచ్చిరి. ఇంకా 6 గురు ఉపాధ్యాయులను నియమింపవలెనను సూచనను ప్రభుత్వమువారు మంజూరుచేసిరి. పాఠశాలల పరికరములు, ప్రయాణబత్తెములు, పాఠశాలల మరమ్మతులకు బోర్డువారు మంజూరు చేసిన ద్రవ్యమును గూడ ప్రభుత్వమువారు హెచ్చిరి.

పెనమలూరి పాఠశాలలలో ఉపాధ్యాయులను తగ్గించు సూచనను బోర్డువారే వదలుకొనిరి. ప్రభుత్వమువారు ఆహామీతరను ఉద్దేశ్యముతో 1353 ఫసలీనుండి విద్యాపన్ను వసూలుచేయవలెనని ఉత్తరువులు గావింపబడినవి. (స్వ. వి.)

గుంటూరు క్రైస్తవ ఫెడరేషన్ కార్యవర్గం

గుంటూరు, మే 21:—

ఈ క్రిందివారు గుంటూరు పట్టణ క్రైస్తవ ఫెడరేషను కార్యవర్గంగ యెన్నుకొనబడిరి.

శ్రీయుతులు డాక్టరు కెట్టి జేమ్సుగారు అధ్యక్షులు, యస్. డేవిడ్, పి. జె. సుందరం, యం. జోసఫ్ గార్లు ఉపాధ్యక్షులు, జె. జాకబ్ గారు కార్యదర్శి, జి. జాన్ సైమన్ కోశాధిపతి, కె. ప్రియానందం, ఆర్. రాజారావు, ఆర్. సామ్యుల్, పి. హెచ్. నాగభూషణం గార్లు, ఎక్జిక్యూటివ్ సభ్యులు. (స్వ. వి.)

అనంతపురము జిల్లాబోర్డు

ధర్మవరము, మే 22:—

గత వారమినట శ్రీ పైడి లక్ష్మయ్యగారి అధ్యక్షతక్రింద అనంతపురము జిల్లాబోర్డు సమావేశము జరిగెనది. మడకశిరా మిడిల్ స్కూలులో నాల్గవ ఫారము ప్రారంభించుటను, గూర్చియు జిల్లాబోర్డు ఉద్యోగులకు కరవుబత్తెము లిచ్చుటను గూర్చియు చర్చింపబడెను. కరువుబత్తెముల విషయమై సూచనలు గావింప యువసంఘము నియమింపబడెను. (స్వ. వి.)

శ్రీ॥ శ్రీ॥ చిలకల గురవయ్యగారు

నరసారావుపేట, మే 22:—

స్థానిక శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి గోపురనిర్మాణ సంఘస్థాపకులు శ్రీ చిలకల గురవయ్యగారు తమ 65 వ యేట మొన్నటి రాత్రి, ఆకస్మిక మరణము నొందిరని తెల్పుటకు మిగుల చింతిల్లుచున్నాము. వీరి శవము వెంట అనేకమంది విదేశీయులను, వీరి పోషకవర్గములో నున్న గోపుల మందయు, శ్మశానమునకు పూలే గింపుతో పోయియుండిరి. (స్వ. వి.)

శ్రీ॥ శ్రీ॥ చినవెంకటశాస్త్రిగారు

శ్రీకాకుళం, మే 22:—

శ్రీకాకుళం లోని స్థానికులు యువకులు ఆకెళ్ల చిన్నవెంకట శాస్త్రిగారు కొలదిదినముల జ్వరముచే స్వర్గీయులైరని తెల్పుటకు చింతిల్లుచున్నాము. (స్వ. వి.)

శ్రీ॥ శ్రీ॥ కోసూరు కోటయ్యగారు

మంగళగిరి, మే 22:—

స్థానిక ప్రముఖులు శ్రీ కోసూరు కోటయ్యగారు గతంగతులైరని తెల్పుటకు విచారించుచున్నాము. వీరు అనేక స్థానిక సంస్థలలో సభ్యులుగాను, అధ్యక్షులుగాను పనిచేసిరి. ఆంధ్ర గౌడ మహాజన సంఘమునకు అధ్యక్షులుగా పనిచేసిరి. (స్వ. వి.)

శ్రీ॥ శ్రీ॥ గిడుతూరు బంగారుగారు

బెజవాడ, మే 21:—

బెజవాడలో గొప్ప తాపీపనిమేస్త్రీ గిడుతూరు బంగారుగారు రాచకురుపువలన మరణించిరని తెలుపుటకు విచారమగుచున్నది. వీరు శ్రీ॥ శ్రీ॥ దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి మద్దాలి మిల్లు, శ్రీ మద్దాలి కళాపరిషత్తులు కట్టుటకుగాను మద్రాసులోను అనేక పట్టణములందున వారి పనితనమును చూపించి ప్రఖ్యాతిగాంచియుండి అంత్యక్రియల సమయమున పలువురు బంగారుగారిచేతివిశేషములను స్మరించి వుపన్యసించిరి. (స్వ. వి.)

లక్షలకొలది జనులకు ఉపయోగపడుచున్నది

మెకన్సిక్ మేనేజరు, మద్రాసు. "నేను యీ కంపెనీ వైద్యశాలకు వెళ్లి వీరికి లభించిన వేలకొలది యోగ్యతాపత్రములను చూచితిని" మాకీమ్ ఎం. ఏ. రజిక్, కరాచి. "అనేక వ్యాధి గ్రస్థులం ఈ మందును ఉపయోగించుటచే గుణము గలిగినది" వైద్యపండిత ఎ. డి. శర్మ ప్యాటీవరిమ్. "దీనికి పరియైనమందు లోకములో లేకలేదు." "మాకీమ్ ఎ.ఎల్. కాన్‌జమాగిర్ బాద్" అశ్చర్యము గలిగించు గుణము ఈమందులో యున్నది.

గ్యారంటీ:
ఈ మందుచే మీకు గుణము గలుగనిచో మందు ధరను మీకు వాపసు చేసెదను. వేలకొలది డాక్టరులు దీనిని శిఫారసు చేయుచున్నారు.

నేను నేటివ్ డాక్టరునుగాను, ఆంగ్లేయవైద్యుడనుగాను, పెద్దనడతలచే రాత్రులయందు యింద్రియ స్కలనమై తుదకు పుంస్త్వముకూడ పోగొట్టుకొనుస్థితికి వచ్చితిని. రహస్యముగ వేలకొలది డాక్టరులవద్ద చికిత్స పొందియు గుణములేకపోయెను. అదృష్టవశాత్తుగ పేషావరులో ఒక మహాత్ముని దర్శించు భాగ్యము నాకు గలిగినది. నేను ఆతనికి నా దేహస్థితి పూర్తిగా, వివరముగా తెలిపితిని. ఆ మహాత్ముడు నాయందు కనికరించి, నేవించుటకు ఒక మందును, పై పూతకు ఒక మందును తయారుచేయు పద్ధతిని చెప్పిరి. నేను అట్లేచేసి ఉపయోగించుటకు మొదలుపెట్టితిని.

7-వ దినమే నాయందు క్రొత్త యౌవనము గలిగింది. కొన్ని మోతాదులను సేవించిన వెంటనే యింద్రియస్కలనము నిలిచెను. 21 దినములు మందు సేవించితిని. దినమునకు 4 శేరులపాలు జీర్ణము చేసుకొనుశక్తి గలిగెను. కండ్లలో ప్రకాశమును ముఖమునందు వర్చస్సు గలిగెను. బలము, వీర్యశక్తి పొందినాను. జనుల మేలుకొరకు నే నీప్రకటనచేస్తాను, పుంస్త్వమును గోలుపోయి, వేలకొలది రూపాయలు ఖర్చుచేసి, గుణము పొందనివారీ ఔషధమును సేవించిన తప్పక గుణము కలుగును. దీనిధర చాల తక్కువ. విదేశీయ అర్థరులతో అడ్వాన్సు వంపవలెను. జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

ప్రశంసాలేఖ

కెప్టెన్ బి. హెచ్. భార్గవ ఐ.ఎం.ఎస్. రాజాఘాట్, (అస్సాం).

యిట్లు వ్రాశారు:—
సంసారసుఖం అనుభవింపలేని వారికి నేను దీనిని శిఫార్సు చేయుచున్నాను. ఈ ఔషధాలు మానవ శరీరంమీద విగ్యుచ్ఛక్తివలె అద్భుతంగా పనిచేయును. నేను యెన్నో విదేశీ ఔషధాలను వాడాను. కాని ప్రయోజనం లేకపోయింది. నా కనులు ఇండియాలోతయారు చేయబడిన ఔషధాలపై నమ్మకమే లేదు. కానీ ఈ మందులు మాత్రం నమ్మకం పుట్టించినవి.

యౌవ్వనమిచ్చు మాత్రలు 21 దినములకు రు. 3/8/-
పై పూతకు ఉపయోగించు తైలము రు. 4/-

వివరములకు, Manager,
DARUL-SHAFA GOLIAN (REGD.) A. P. M. BATALA,
N. W. R. PUNJAB.
దరుల్ - షాఫా గొలియా (రిజిష్టర్డు) ఎ. పి. యం., బాటాల, పంజాబు.

అందమైన నాజూకు వస్త్రములకొరకు యువతీమణికి కలిగే సహజకాంక్షను తృప్తిపరచటానికి విరివిగా ప్రపంచమందు లభించే సాధనము లన్నీ వినియోగింపబడుతున్నవి. వస్త్రములకు కావలిసిన అవిసెనార, పత్తి మొదలయిన మూలవస్తువులు వృక్షజాతినుండి లభిస్తున్నవి. పుట్టి బట్టలకు కావలసిన పుట్ట, బొచ్చు, తోలు జంతు సముదాయము నుండి దొరకుతున్నవి. పట్టు వస్త్రములు, మేజోళ్లు మొదలయిన వాటికి ముఖ్యావసరమైన పట్టు తయారు కావటానికి చివరకు పురుగులు కూడా అవసరం అవుతున్నవి.

ఈ రోజున భరిజ లోహములు నారీమణి అభిమానాన్ని చూరగొంటున్నవి. అపూర్వమైన నాజూకు వస్త్రములకు కావలిసిన సంకలనమైన నూలు జంతువుల, వృక్షముల సహాయ మవసరము లేకుండానే అనేకవిధాల, రసాయనికముల ద్వారా తయారు చేయబడుచున్నవి.

సంకలనపు నూలు ఉత్పత్తికి చాలా పూర్వము బట్టలకు రంగులు తయారుచేయటానికి, మెరుగుపెట్టటానికి, అన్ని రకముల వస్త్రములను స్వచ్ఛముగా తెలుపుచేయటానికి రసాయనికముల అవసరమున్నది.

బట్టలకు, ఇతర పరిశ్రమలకు కావలిసిన మూల రసాయనికములు ఇప్పుడు టాటావారిచేత వారి విస్తీర్ణమైన నవీన రసాయనిక కర్మాగారములో తయారుచేయబడుచున్నవి. శ్రేష్ఠతకొరకు, అనుసంధానకొరకు తయారగు నప్పుడు టాటావారి ప్రతి రసాయనికము ఎప్పటికప్పుడు జాగ్రత్తగా పరీక్షచేయ బడుచున్నది. ఈ రసాయనికములను పరిశ్రమాధిపతులకు తోడ్పడు పద్ధతులను అభ్యసించుటకు బాగా తర్ఫీదు పొందిన ప్రత్యేక నిపుణులు నిర్వహింప బడుచున్నారు.

టాటా కెమికల్స్

దేశీయ పరిశ్రమలకు తోడ్పడుచున్నవి.

సెల్లింగు యేజంట్లు:—సోడాయాష్, కాస్టిక్ సోడా, సోడాబైకార్బొనేట్, లిక్విడ్ క్లోరైన్, సంక్ క్లోరైడ్, బ్లీచింగు పౌడరుకు: టాటా ఆయిలు మిల్సు కంపెనీ, లిమిటెడ్, (సేల్సు డిపార్టుమెంటు) బాంబేహౌస్, బ్రూస్ స్ట్రీట్, ఫోర్టు, బొంబాయి.

సెల్లింగు యేజంట్లు:—మెగ్నీషియం క్లోరైడ్, ఎప్సం సాల్టుకు: పయనీర్ మెగ్నీషియా వర్క్సు లిమిటెడ్, వార్టర్సు బ్యాంకు బిల్డింగు, యెస్ ప్లానేడ్ రోడు, బొంబాయి.

టాటా కెమికల్స్ వారిచేత ప్రకటింపబడినది

టెండరు నోటీసు

ఈ దిగువ యుదివారించిన పనులకు సీల్డు టెండర్లు నాకల్ల ది 4-6-43 తేదీ సాయంత్రం 5 గంటలవరకు అందుకోబడును. యితర మరతులు ఆఫీసు వద్ద ఉదయం 11 గంటలనుండి సాయంత్రం 5 గంటల మధ్యకాలమందు తెలుసుకోవచ్చును. యీ దిగువ పనులన్నియు 1943 సంవత్సరం ఆగష్టు నెలకు పూర్తిగా చేయవలెను.

	ఎస్టిమేటు మొత్తం	డిపాజిటు
1. కొల్లిపర మండి బ్యాంకు నాబార్డు పోవుగోడ్లు మెటలు చేయుట	రు 1070	రు 5 వో॥
2. గంగమ్మ బజారు మెటలు వేయుట	రు. 600	,,
3. వైశ్యుల బజారు మెటలు వేయుట	రు. 780	,,
4. కొల్లిపర పంచాయతీలోని మా బోర్డు మెయిన్ రోడ్డు	రు. 3350	,,

పంచాయతీబోర్డు ఆఫీసు, కొల్లిపర ది 22-5-1943.

(సం.) మునగాల దేవబ్రహ్మయ్య,
వైస్ ప్రెసిడెంటు
Under Sec. 23 (1) of M. L. B. Act.

ఉచితం

మా ఇంపీరియల్ న్యూ గోలుకు, ఆధరణాలకు ఏజన్సీకై నేడే వ్రాసుకోండి. అది అచ్చబంగారంలాగా వుండును. 4 గాజులు, ఒక గొలుసు, 2 కొత్తరకం ఉంగరాలు, 2 నెక్లిపోసులు, 6 తులాల న్యూగోల్డు ఏజెంట్సుకు తాంపులు పెట్టుగా పంపబడును. క్యాటలాగు, మరతులు ఉచితంగా పంపబడును. G(2.81)

IMPERIAL NEW GOLD SUPPLY CO.,
Rly. Road (A. P. M.) Lahore.

నేషనల్ యిండస్ట్రియల్ ఎగ్జిబిషన్ (రిజిస్టరు)
గాంధీనగర్, బెజవాడ.
6 - వ పర్యాయము
1943 మే 30 వ తేదీ మొదలు 1943 సం॥ జులై 9 వ తేదీలకు.
భారతదేశమునకు కావలసినది భారతీయపరిశ్రమలు.
స్టాలులను త్వరలో బుకింగుచేసికొని మీవస్తువుల ఘనతను ప్రదర్శించుకొనుడు.
ఎస్. నూరుద్దీన్, మేనేజింగు ప్రొప్రయిటరు.

సరిహద్దురాష్ట్రంలో మంత్రివర్గము

93 వెక్షనుక్రింద ప్రొక్లమేషను రద్దు

పెషావరు, మే 24:—

సరిహద్దు రాష్ట్రము గవర్నరు నతియా గలినుంచి యీవాళ ప్రొద్దున్న పెషావరు వచ్చాడు. మంత్రులుగా వుండడానికి అంగీకరించిన వారి పేర్ల జాబితాను సర్దారు అవురంగజేబుఖానుగారు స్వయముగా గవర్నరుకు అందచేశారనిన్నీ మంత్రివర్గమును యేర్పరచడమునుగురించి దొరతనము వారివాళ సాయంకాలము వక్రప్రకటన చేస్తారనిన్నీ తెలిసింది.

అల్పసంఖ్యాక సంఘాల ప్రతినిధిగా కాను మంత్రివర్గంలో చేరడానికి సర్దారు అజీతుసింగు రంగీకరించారని రూఢియైన వార్త తెలిసింది.

1935 ఇండియాప్రభుత్వచట్టం 93 వ వెక్షనుకింద గవర్నరు యిదివరకు చేసిన ప్రొక్లమేషను రద్దుచేసేందుకు గవర్నరు జనరలు అంగీకరించాడు గనుక గవర్నరు దీనిని రేపు రద్దుచేస్తాడు. గవర్నరు ఒక మంత్రివర్గమును యేర్పరుస్తాడు అని ప్రభుత్వంవారివాళ వక్రప్రకటన చేశారు.

S. I. 8

రూ. 1,000 లు పందెం

అద్భుతమైన పరిశోధన

మాజిక్ ఉంగరం

మాజిక్, కనికట్టువిద్యమూలంగా తయారు చేయబడిన యీ ఉంగరం అద్భుతమైన కార్యాలను చేస్తుంది. అపాయం, రోగం నుండి కాపాడుతుంది. దుష్టగ్రహాలేమి పని చేయలేవు. ప్రణయం, వ్యాజ్యాలు, సేవలలో జయంపొంది, మితిలేనిధనం ఆర్జించగలుగుతారు. వేయేల ఈ ఉంగరం మీకు అంగరక్షకు. వెల రు 1-15-0 లు పోస్టేజి వేరు. గుణంలేదని ఋజువు చేస్తే వెల వాపసు. 2 (2-80)

SHRI RATNAGIRI SWAMI,
P.B. No.282, (A.P.M., LAHORE.

వేజీలు 840 **సంపూర్ణభక్తవిజయము** వెల 6-0-0

మన ఆంధ్రులు తెలుగని మహాభక్తుల చరిత్రము లెన్నో యింగున్నవి. కావునే యిది సంపూర్ణభక్తవిజయము. హిందూదేశమంతయు తిరుగలేనివారును, అనేకభాషలు తెలుగనివారును, స్వయముగ మహాభక్తులను సేవించి యుండనివారును ఇది చదివినచో భక్తియొక్క సంపూర్ణత తెలిసికొనగలరు. దళసరికాగితాలు. కాలికోబైండు. రు 6/- ముందే పంపి రైలుస్టేషన్ లేఖపువారికి ఖర్చులుభరించి పుస్తకమం పెదరు. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.

★ జీవిత భీమాకు ★
బాంబే మ్యూచుయల్
లైఫ్ అస్యూరెన్సు సొసైటీ లిమిటెడ్.
బాంబే మ్యూచుయల్ బిల్డింగు,
ఫోర్టుబి రోడ్. బొంబాయి.
N 139 Ta.
ఇండియాలో పురాతన భీమా సంస్థ
ఏజెంటులు: ఎస్. వి. రామస్వామి అండ్ బ్రదర్సు,
బాంబే మ్యూచుయల్ లైఫ్ అస్యూరెన్సు సొసైటీ లిమిటెడ్., సేలం.

మదరాసులో బియ్యం సరఫరా

350 చిల్లర దుకాణాలు

మదరాసు, మే 24:—

మదరాసునగరానికి తగినన్ని బియ్యం తెప్పించి అని దాచుకోకుండా అవసరమున వారందరికి సరిగా విక్రయింపబడుటకు తగు యేర్పాటులు కలక్టరు భాస్కర రావునాయుడుగారు చేయుచున్నారు, ఇప్పటికి 350 చిల్లరదుకాణములు సరసమున ధరలకు విక్రయించునవి క్రొత్తగ స్థాపించబడినవి. ఇవిగాక ట్రిప్లికేను కో—ఆపరేటివ్ స్టోరు, ప్రొవిన్షియలు మార్కెటింగు సొసైటీగూడ వాటి శాఖలద్వారా బియ్యం విక్రయించబడుచున్నది.

నిన్న ఉదయం సుంగంబాకంలో క్రొత్తడిపో తెరువబడెను. దుకాణదారులు బస్తాలు తక్కువ రూకంచేసి విక్రయించకుండా తణికీయేర్పాటులు గూడ చేయించి, ఒకచోట కలక్టరుగారే స్వయంగాపోయి తప్పు కనిపెట్టిరి. చిల్లరవ్యాపారం దుకాణాలు ప్రత్యేకంగా కొన్ని టోకువ్యాపారందుకాణాలకు జతచేయబడును. నిన్న సాయంకాలం కలక్టరుగారు తమ కచేరీలో కమర్షియలు టాక్సుశాఖ ఉద్యోగుల సభ చేసి, తణికీపనులగూర్చి ఉత్తరువు లొసంగిరి.

రాకపోకలు

మదరాసు, మే 25:—

శ్రీ యస్. ఏ. వెంకట్రామన్ గారు ఇండియా ప్రభుత్వ పప్లయి శాఖ జాయింటు సెక్రటరీ నిన్నరాత్రి కొయంబత్తూరుకు, శ్రీ ఇ. వి. రామస్వామినాయకరుగారు ఊరోడుకు వెళ్లిరి.

కార్మికజీవితవ్యయం

మదరాసునగరంలో కార్మికుల జీవితవ్యయం మే 22 తేదీతో అంతమయ్యే వారమునందు సూచన సంఖ్య 173 గలదు అంతకు ముందు 3 వారాలనుండి అంతే గలదు.

బర్మా కాందిశీక విద్యార్థులకు స్కాలరుషిప్పులు

బర్మా, మలయాదీవులనుండి వచ్చిన విశ్వవిద్యాలయ విద్యార్థులును, అక్కడ నివాసమున్నవారిపై ఆధారపడియుండు విద్యార్థులను స్కాలరుషిపు దరఖాస్తులు జిల్లాకలక్టరులద్వారా పంపుకోవాలని మదరాసు ప్రభుత్వంవారు 1942 డిశంబరులో ప్రకటించియుండిరి. మదరాసు నగరంలో నున్నవారు పోలీసుకమిషనరుద్వారా పంపాలనీ అపుడు ప్రకటించిరి. అట్టి దరఖాస్తులు మదరాసులోగూడ కలక్టరుద్వారానే పంపవలెనని యిపుడు ప్రకటించిరి.

మదరాసునుండి టెవిను బాయిను

యుద్ధపరిశ్రమలందు తరిఫీదు పొందుటకు టెవిను స్కీము ప్రకారం ఇంగ్లాండు పోవుటకు యీసారి ఎంచబడిన జట్టు 50 మందిలో 10 మంది మదరాసురాష్ట్రంవారు గలరు.

వ. గోదావరి జడ్జి

అబ్దుల్లాఖాను గోరిగారు, పశ్చిమగోదావరిజిల్లా జడ్జిగారు జూను 15 వ తేదీనుండి పిఛుగైకొనుచున్నారు.

మోటారు పైపులు ట్యూబులు క్రొత్తకోటానుండి యిచ్చేలోపున, పాతవి వాపసు చేయు నక్కరలేదని ప్రభుత్వంవారు ఉత్తరువుచేసిరి.

ఆహార అధికోత్పత్తికి గ్రాంటు

సస్యాభివృద్ధి కార్యక్రమాన్ని అనుసరించి పశ్చిమ గోదావరిజిల్లాలో కాలధారి గ్రామమునందు 560 ఎకరములకు సాగు సౌకర్యము చేయు రూ 3500 ఖర్చుగల స్కీమును ప్రభుత్వంవారు మంజూరుచేసిరి.

ఎల్లరు డేవిస్ సమీక్ష

(1-వ పేజి తరువాయి)

లు నన్ను, నా కాదళాధిపతులు నన్నూ తమ ఆత్మగౌరవసిద్ధాంతములను నిజంగా అనుసరించినవారైనట్లయితే, ఆత్మహత్యలు చేసికొని యుండవలసింది. కాని వారు ఆత్మహత్యలు చేసికోలేదు. క్రిందతరగతి సైనికోద్యోగులు ఒక్కొక్కప్పుడు ఆత్మహత్యలు చేసికొనేవారు. సామాన్యపౌరులు ఒక్కొక్కప్పుడు నిచేశారు. కాని, పెద్ద తలకాయ లెవరున్నూ ఆత్మహత్యలు ఇటీవల చేసికోలేదు.

హత్యలు

జపానులోని సైనికపక్షనాయకులున్ను సాధారణపౌరులలోని ప్రముఖులున్నూ చాలామంది ఇటీవల కొలది సంవత్సరాలలో హత్యగావింపబడిరి. ప్రభుత్వాధికారం ఇప్పుడు సైనికపక్షం వారి చేతిలోనికి వచ్చింది. వీరి చేతిలోనికి ప్రభుత్వాధికారం మారినటుంటి కాలములో స్వప్రయోజనం కోసం ఎదిరిపక్షమువారిని హత్య చేయడమే ఎక్కువ పరిపాటి అయింది గాని, తన మాట నెగ్గలేదనే రోషముతో ఆత్మహత్య చేసికొనడం, ఆధునిక జపాను ప్రభుత్వాధికారవర్గములో కన్పించుటలేదు. ఇటలీలోను జర్మనీలోను కొందరు పెద్ద సైనికాధికారులకు తృణీకారం జరిగినట్లుగానే జపానులో యామామోటో గారికి కూడా ప్రజలవల్ల అవమానం జరిగి ఉంటుంది. అని సూచింపబడింది.

విమానవాహక నావలు చాలా అక్కరకు వస్తాయని చాలాకాలం క్రిందటనే 1915 సం॥ లో ఇరకు గ్రహించాడు. చాలా సమర్థుడు. అప్పటికి విమానవాహకనౌకా లేవియు లేనే లేవు. అతనికి తన దేశాలవాళ్లంటే, అపరిమితమైన ద్వేషం అందులో ముఖ్యంగా అమెరికనులంటే పరమద్వేషం. బహుశః యీ ద్వేషమువల్లనూ, యుద్ధారంభదశలో అతడు సాధించిన కొన్ని విజయములవల్లనూ, అతనికి బుద్ధి పెక్కరోలల బట్టియుండును. 1942 సంవత్సరాంత్య భాగంలో జపాను నౌకాదళమును అతడు విశేషమైన బుద్ధిసామర్థ్యంతో నడిపించియుండలేదు. కవక అతనివల్ల ప్రయోజనం లేదని అతనిసహచరులు భావించియుండవచ్చు. అతడొక మహాయోధుడనే కారణం ప్రకటించి అతనిహత్యను వారు కప్పిపుచ్చుటకుకూడా వీలున్నది.

విమానప్రమాదంలో మరణం సంభవించిందా?

లేదా, స్థూలదృష్టితో ఇంకొనసమాధానం కల్పవచ్చు. ఏప్రిలుమాసంలో బర్మాభాగంలో జపానువారొక లేకియోప్రసంగం చేశారు. సింగపూరులోని బాంకాకు నగరాని కొక సైనికరవాణావిమానం పోవుచుండగా నష్టమైనదనిన్ని ఆ విమానంలో చాలా పెద్ద హోదాగల అధికారులుకూడా ఉన్నారనిన్ని ప్రసంగకర్తలు అప్పుడు చెప్పియున్నారు. వారందరూ సముద్రంలో పడియుందురనిన్నీ, వారిలో కొందరు రక్షింపబడవచ్చుననిన్ని చెప్పబడెను. బహుశః యామామోటో గారు ఆ విమానాలలో ఉండవచ్చును. అతడు తిరిగి సురక్షితుడై వస్తాడని ఇంతకాలం వేచియుండవచ్చును. అందువల్ల ఆ విషయమై ఇంతకాలమున్నూ ప్రస్తావించియుండక, అతడు మరణించినట్లుగా సూచియైన పిమ్మట ఆ విషయము ఇప్పుడు వల్లడించి యుండవచ్చును. కాబట్టి యీ ఊహాకల్పనలలో ఏది బాగుంటే అది మీరు

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, మే 25:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

క్రొత్తరకం మెషిన్ పప్పు		
,, ,, ,,	91-8-0	92-8-0

వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి చెక్కురకం ఫ్లాటులేదు

ఎక్స్ పెల్లర్	183-0-0	184-0-0

తెంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి 18-0-9

ఆముదము (మిల్ డిలివరి) ఎక్సు పెల్లరు వర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వరకం 225-0-0

లోహపు మార్కెటు

మదరాసు, మే 25:—

ఇనుముకమ్మిచీలలు 1 "నుండి 2" పౌను 1కి రూ 2-4-0, డిటో 3 "నుండి 6 పౌను 1కి రూ 1-12-0.

ఇనుముచట్టం చీలలు 20, 5-8-0 18, 16 బి. డబ్ల్యూ. జి. పౌను 1 కి రూ 6-0-0.

ఇనుము కొయ్య మరచీలలు షిలింగు 1 కి రూ 5-8-0.

చేతిపంపులు నెం. 2. రూ 28-0-0

కొట్టనూతులపంపులు $1\frac{1}{4}$" $1\frac{1}{2}$" రూ 12-0-0

కుళాయిల ఇత్తడిమూతం $\frac{1}{2}$" రూ 2-8-0 $\frac{3}{4}$" రూ 3-8-0.

ఉక్కు చదరపు రేకులు హండ్రెడ్ వెయిటు రూ 80.

ఎం. ఎస్. రౌండు రేకులు $\frac{1}{4}$" రూ 55 $\frac{3}{8}$" రూ 45. $\frac{1}{2}$" రూ 40.

ఉక్కురేకులు 4" × 2" × 2" 13 రేకుల కట్ట రూ 50 నుండి 65.

మలాముతీగెలు 26 బి. 100 డబ్ల్యు. జి. 24 బి. 80 డబ్ల్యు. జి. 22 బి. డబ్ల్యు. జి రూ 80.

మలాముతీగెలు 16 నుండి 20 బి. డబ్ల్యు. జి. హండ్రెడ్ వెయిటు రూ 350 నుండి 480.

యం. యస్. అడ్డగడియములు మరలు $\frac{1}{2}$" 3/8" $\frac{1}{2}$" రూ 3. రూ 1. రూ 1.

ఇత్తడి గుండ్రనికడ్డీలు $\frac{1}{4}$" నుండి 1" రూ 4-0-0 యల్. బి.

గుండ్రని రాగికడ్డీలు $\frac{1}{4}$" నుండి 1" పౌను 1 కి రూ 5-0-0.

తీగెలు 3/16" నుండి $\frac{1}{2}$" రూ 180 నుండి 150.

పత్రికా రచయితలస్థితి అభివృద్ధి చేయవలెను

ప్రభుత్వమువారికి పోథెన్ జోసెఫ్ సూచనలు

లాహోరు, మే 24:—

భారతదేశమునందలి పత్రికా రచయితల ఆర్థికస్థితిని బాగుపరుచుటకును, స్వార్థపరులగు యజమానుల బారినుండి వారిని తప్పించుటకును ప్రభుత్వమువారు చర్యలు కొనవలెనని పంజాబు విశ్వవిద్యాలయము యొక్క 'జర్నలిజమ్ డిపార్టుమెంటు' రెండవ వార్షికోత్సవములో నుపన్యసించుచు 'డాన్' పత్రిక సంపాదకుడగు పోథన్ జోసెఫ్ గారు చెప్పిరి. ఆయన యిట్లు చెప్పెను:—

'ప్రభుత్వమువారి దృష్టిలో మేము నేరములు చేయు జాతులమాదిరిగా నున్నాము. ఇతరులు మమ్ములను నిమ్నజాతులుగా భావించుచున్నారు. జర్నలిజము సాహసముతోకూడినపని. కాని భారతదేశములో మేము బానిసప్రాయులముగా నున్నాము. ఇట్టి హరిజనోద్ధరణము గావించుటను, క్రొత్తగా వృత్తిలోనికి ప్రవేశించువారి క్షేమలాభముల కొరకును, ప్రభుత్వమువారేదో ఒకవిధమైన విచారణ జరిపింపవలెను అనధికారుల ప్రయత్నములవలన లాభము లేదు. రష్యాయా బొగ్గుగనులలో పనిచేయు స్త్రీలవిషయమున ప్రభుత్వమువారు కల్పించుకొని, వారికి తోడ్పడిరి. ఈవిధముగానే, స్వాతంత్ర్యాశయమునకును, ప్రజాప్రతినిధి ప్రభుత్వాశయమునకును పాటుబడు కొలది మార్లమంది పత్రికా రచయితలకు ప్రభుత్వమువారు తోడ్పడదగునురు.'

జర్నలిజము బోధించు పాఠశాలలు ఉత్తములు నాకర్షింపవలసినవో, పత్రికా రచయితలు తమ నిద్రనుండి మేల్కొని, ఏకము కావలెనని పోథన్ జోసెఫ్ గారు రుద్బోధించిరి.

కొందరస్వలాభాపేక్షకులగు యజమానుల చర్యలను జోసెఫ్ గారు ఖండించి, తాము పెట్టుబడిపెట్టిన ధనమును వారు 100 కి 6 వంతులులేక 12 వంతులు వడ్డీతో తృప్తిపడి, తక్కినద్రవ్యమును తమకై కష్టపడువారికి వదలవలెనని చెప్పెను.

శ్రీ రామానందఛటర్జీగారికి సన్మానము

కలకత్తా, మే 24:—

సుప్రసిద్ధ పత్రికా రచయిత యగు శ్రీ రామానందఛటర్జీ గారి 78 వ జన్మదినోత్సవమును పురస్కరించుకొని, కలకత్తా ఇండియన్ జర్నలిస్టు అసోసియేషన్ వారాయనను ఆహ్వానించి సత్కరించిరి.

అసోసియేషనువారాయనకు ఆహ్వాన పత్రము సమర్పించుచు, 'ఛటర్జీగారి మహత్తరమైన ఆశయములు దేశమునందలి పత్రికా రచయితలదరికి ధ్రువతారవలె మార్గదర్శకముగా నున్నవనియు, అధిక్షేపాన్, అన్యాయమును ఛటర్జీగారు తీవ్రముగా ప్రతిఘటించుచుండెననియు చెప్పిరి.

ఛటర్జీగారి ప్రత్యుత్తరము

ఇటీవలనే జబ్బుపడిలేచి, యిప్పుడు ఆరోగ్యము బడయుచున్న ఛటర్జీగారి ప్రత్యుత్తర మొసంగుచు, శాసనములచేయువారెవ్వరో తెలిసికొనుట అంత ముఖ్యము కాదనియు, ఐనను జాతికి వ్యక్తిత్వ మొసంగుటకు శాసనములకంటె గీతములు, కథలు యెక్కువ తోడ్పడునని యు ఒక అమెరికన్ వక్త చెప్పినమాటల నుదాహరించెను. సంఘములో పత్రికా రచయితల స్థానము చాలగొప్పదనియు, వారిలో అనేకలోపము లున్నవనీ, అవి కేవలము ఈ దేశమునందలి పత్రికా రచయితలలోనే లేవనియు, అందరిలోను కలవనియు, విదేశపత్రికారచయితలు చాలమంది దూషణను గావించుశక్తిని శ్లాఘనీయముగా నెంచుచుండిరనియు ఛటర్జీగారు చెప్పిరి.

ప్రజాహితవ్యవహారములలో సరసముగాను, నిష్పాక్షికముగాను విమర్శలు గావించుచున్నందుకు అమృతబజారు పత్రికా సంపాదకులగు శ్రీ తుషారకాంతిఘోషు గారు ఛటర్జీగారిని వేనోళ్ల పొగడిరి.

బొంబాయి, మే 24:—

చిల్లరను కూడబెట్టినందుకు బెల్గాము వాస్తవ్యుడు శ్రీ శాంతారామ్ శంకరుకాలఘట్టి అనువత్సరానికి 4 నెలల కఠినశిక్ష రు 500 జరిమానా విధింపబడెను.

కరాచీ, మే 24:—

ట్యూనిసియా విజయంతో మిత్రులు చాలామంది ఖయిదీలను వదలడానికి సింధు దొరతనంవారు నిశ్చయించారు. నాలుగు వందలమందిని యీ వారాంతంలోపునే వదులుతారనిన్ని చెరసాలల అధికారులు యింకుచురుకుగా యేర్పాటులను చేస్తున్నారనిన్ని తెలిసింది.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, మే 25:—		1-0 ౫o
పవరను 1-కి	(టోకు ధర)	61-0-0
పవరను 1-కి	(చిల్లర ధర)	61-4-0
పెట్లా బంగారు	(తులం)	85 8 0
గోల్డు మూసా తులము 1-కి		84 8-0
సీమ వెండి తులము 100-కి (రెడి)		130 0-0
వెండి తులం 1-కి		1-5 3

అనుభవహోమియోపతివైద్యచింతామణి

ఇందు రోగనిదానము, వస్తుగుణదీపిక, చికిత్సావిధానము, ఇంజెక్షన్ వైద్యవిధానము, అనుభవ చికిత్సలు తేటతెలుగులో వ్రాయబడినవి. ఈ గ్రంథము దగ్గరయున్న ప్రతివారును వైద్యము చేసుకొనవచ్చును. నిరపాయకరమగు ఔషధములు, స్వల్పధరలు. రు 0-1-3 మందుతో 100 మంది రోగులకు ఔషధమియ్యవచ్చును. ఇక్కడి హోమియోపతివైద్యకళాశాలవారి పాఠ్యగ్రంథము. దీని వెల రు. 3/- కొలదిప్రతులుమాత్ర మేగలవు.

N. B. కాగితము ధర పెరుగుటచే యుద్ధానంతరమువరకు తిరిగి ముద్రించబడవు.

హోమియోపతి మెడికల్ హాల్, కింతాడకోటపోస్టు, విశాఖపట్నంజిల్లా

నర్సింగు ఆర్డర్లీలు కావలెను

ఇండియన్ ఆర్మీ మెడికల్ కోరులలో నర్సింగు ఆర్డర్లీలు కావలెను. కనీసము 6-వ తరగతి ఇంగ్లీషు, దేశభాషా జ్ఞానము కల్గియుండవలెను. లోగడ అనుభవమేమియు అవసరం లేదు. చేర్చుకొన్న తరువాత నెలకు రు 18/-లు జీతము, రు 18/-లు బ్రెయినింగ్ అలవెన్సు, ఉచితముగా ఉనికి, ఆహారము, నీళ్లు, దీపము యివ్వబడును.

తర్ఫీదునొందిన తర్వాత, నర్సింగు ఆర్డర్లీలకు, రాంకుయొక్క అసలు జీతమునకుమైగా రు 32/-లు లగాయతు రు 60-ల వరకు వృత్తి జీతము యివ్వబడును.

నర్సింగు ఆర్డర్లీ, మామూలు వార్డు పనులు మొదలు, పెద్ద ఆపరేషను థియేటరు పనివరకు, చేయవలయును.

ఆస్పత్రి వార్డులలో రోగులకు ఉపచారం చేయవలయును. డాక్టర్లకు నర్సులకు, కట్లుకట్టడంలోను, ప్లాస్టిక్ మౌల్డులు వేయడంలోను, తదితర ఉత్సాహకరమగు, ఉపయోగకరమైన పనులను చేయుటలోను, సహాయముగా నుండవలెను.



పూర్తి వివరాలకు దగువతెలిసిన టెక్నికల్ రెక్రూటింగు ఆఫీసులలో మీదగ్గిరవున్న దానికి వ్రాసుకొనుడు:—

GD/63

I. A. M. C.

BANGALORE :	Cornwallis Barracks, Trinity Road.
BEZWADA :	"Sorab Manor", Bunder Road.
COIMBATORE :	Trichy Road.
MADRAS :	Pudupet Lines, Mount Road P. O.
TRICHINOPOLY :	Madura Road.
TRIVANDRUM :	Bharat Building, Railway Station Road.

Kirloskar
కిర్లాస్కర్
ఎలక్ట్రిక్
మోటార్లు

భారతదేశ పరిశ్రమకు
మా క్రొత్త
సరఫరా



- 2 మొదలు 15 హెచ్.పి.ఎ.సి. స్క్వీరల్ కేజి.
- ఓపెన్ ప్రొటెక్టెడ్ టైపు.
- స్టాండర్డు స్పెసిఫికేషన్లు.

KIRLOSKAR BROTHERS, Ltd. KIRLOSKARVADI.
కిర్లాస్కర్ బ్రదర్సు లిమిటెడ్., కిర్లాస్కర్‌వాడి.

స్టాకిస్టులు:—మెస్సర్సు ప్యారీ అండ్ కంపెనీ లిమిటెడ్, మద్రాసు అండ్ బెజవాడ బ్రాంచి; మెస్సర్సు కిర్లాస్కర్ బ్రదర్సు లిమిటెడ్, బ్రాంచి, బెంగుళూరు. మెస్సర్సు రెడ్డిఅండ్ కంపెనీ, తాడిపత్రి. మెస్సర్సు వెంగన్న చెట్టి అండ్ బ్రదర్స్, హోస్పేట.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.

మద్రాసు సెలవుల హైకోర్టు

భారతరక్షణనిబంధనల కేసు

(న్యా॥ పత్రికల్)

భా. ర. ని. క్రింద శిక్షించబడిన చంద్రగిరివాస్తవ్యుడైన శ్రీ శేషురెడ్డి అనునతడి అప్పీలును దాఖలు చేసుకొని జామీను కంగీకరించి కేసును చిత్తూరుజిల్లాజడ్జికి న్యాయమూర్తి ట్రాన్సఫరు చేసిరి.

ముద్దాయి 23-11-42 తేదీన అయిదు పుట్ల ధాన్యమును లైసెన్సులేక అమ్మెనని చంద్రగిరిసబ్ డివిజన్ మేజస్ట్రేటు భా. ర. ని. క్రింద రెండు మాసాలు కఠినశిక్షనూ, రూ. 100 జరిమానాను విధించెను. దానిపై ముద్దాయి హైకోర్టుకు దరఖాస్తు చేసుకొనగా న్యాయమూర్తి పై విధమున ఉత్తర్వు నిచ్చిరి.

శ్రీ కె. ఉమామహేశ్వరం ముద్దాయి తరఫున వాదించెను.

గవర్నరు యుద్ధనిధి

మదరాసు గవర్నరు యుద్ధనిధి 24 వ తేదీ సాయంత్రం వరకు రూ 2,39,60,026-3-1 వసూలయింది.

చీరాలలో ఇండ్లసోదాలు

చీరాల, మే 22 —

గుంటూరునుండి నిన్న ఉదయం సి. ఐ. డి. శాఖపోలీసువారు వచ్చి ఈ పురిలో శ్రీయుత మంగళాపురపు దక్షిణామూర్తి, పెండెం కృష్ణారావుగారిండ్లు సోదాచేసిరి. కొన్ని కాగితములు తీసుకొని వెళ్లిరి. పై యిద్దరిని గుంటూరుకు నిన్నరాత్రి తీసుకొని వెళ్లిరి. (స్వ వి.)

పత్రికా రచయితలస్థితి అభివృద్ధి చేయవలెను

ప్రభుత్వమువారికి పోథెన్ జోసెఫ్ సూచనలు

లాహోరు, మే 24:—

భారతదేశమునందలి పత్రికా రచయితల ఆర్థికస్థితిని బాగుపరుచుటకును, స్వార్థపరులగు యజమానుల బారినుండి వారిని తప్పించుటకును ప్రభుత్వమువారు చర్యలు కొనవలెనని పంజాబు విశ్వవిద్యాలయము యొక్క 'జర్నలిజమ్ డిపార్టుమెంటు' రెండవ వార్షికోత్సవములో నుపన్యసించుచు 'డాన్' పత్రిక సంపాదకుడగు పోథన్ జోసెఫ్ గారు చెప్పిరి. ఆయన యిట్లు చెప్పెను:—

'ప్రభుత్వమువారి దృష్టిలో మేము నేరములు చేయు జాతులమాదిరిగా నున్నాము. ఇతరులు మమ్ములను నిమ్నజాతులుగా భావించుచున్నారు. జర్నలిజము సాహసముతోకూడినపని. కాని భారతదేశములో మేము బానిసప్రాయులముగా నున్నాము. ఇట్టి హరిజనోద్ధరణము గావించుటను, క్రొత్తగా వృత్తిలోనికి ప్రవేశించువారి క్షేమలాభముల కొరకును, ప్రభుత్వమువారేదో ఒకవిధమైన విచారణ జరిపింపవలెను అనధికారుల ప్రయత్నములవలన లాభము లేదు. రష్యాయా బొగ్గుగనులలో పనిచేయు స్త్రీలవిషయమున ప్రభుత్వమువారు కల్పించుకొని, వారికి తోడ్పడిరి. ఈవిధముగానే, స్వాతంత్ర్యాశయమునకు, ప్రజాప్రతినిధి ప్రభుత్వాశయమునకును పాటుబడు కొలది మార్లమంది పత్రికా రచయితలకు ప్రభుత్వమువారు తోడ్పడదగునురు.'

జర్నలిజము బోధించు పాఠశాలలు ఉత్తములు నాకర్షింపవలసినవో, పత్రికా రచయితలు తమ నిద్రనుండి మేల్కొని, ఏకము కావలెనని పోథన్ జోసెఫ్ గారు రుద్బోధించిరి.

కొందరస్వలాభాపేక్షకులగు యజమానుల చర్యలను జోసెఫ్ గారు ఖండించి, తాము పెట్టుబడిపెట్టిన ధనమును వారు 100 కి 6 వంతులులేక 12 వంతులు వడ్డీతో తృప్తిపడి, తక్కినద్రవ్యమును తమకై కష్టపడువారికి వదలవలెనని చెప్పెను.

శ్రీ రామానందఛటర్జీగారికి సన్మానము

కలకత్తా, మే 24:—

సుప్రసిద్ధ పత్రికా రచయిత యగు శ్రీ రామానందఛటర్జీ గారి 78 వ జన్మదినోత్సవమును పురస్కరించుకొని, కలకత్తా ఇండియన్ జర్నలిస్టు అసోసియేషన్ వారాయనను ఆహ్వానించి సత్కరించిరి.

అసోసియేషనువారాయనకు ఆహ్వాన పత్రము సమర్పించుచు, 'ఛటర్జీగారి మహత్తరమైన ఆశయములు దేశమునందలి పత్రికా రచయితలదరికి ధ్రువతారవలె మార్గదర్శకముగా నున్నవనియు, అధిక్షేపాన్, అన్యాయమును ఛటర్జీగారు తీవ్రముగా ప్రతిఘటించుచుండెననియు చెప్పిరి.

ఛటర్జీగారి ప్రత్యుత్తరము

ఇటీవలనే జబ్బుపడిలేచి, యిప్పుడు ఆరోగ్యము బడయుచున్న ఛటర్జీగారి ప్రత్యుత్తర మొసంగుచు, శాసనములచేయువారెవ్వరో తెలిసికొనుట అంత ముఖ్యము కాదనియు, ఐనను జాతికి వ్యక్తిత్వ మొసంగుటకు శాసనములకంటె గీతములు, కథలు యెక్కువ తోడ్పడునని యు ఒక అమెరికన్ వక్త చెప్పినమాటల నుదాహరించెను. సంఘములో పత్రికా రచయితల స్థానము చాలగొప్పదనియు, వారిలో అనేకలోపము లున్నవనీ, అవి కేవలము ఈ దేశమునందలి పత్రికా రచయితలలోనే లేవనియు, అందరిలోను కలవనియు, విదేశపత్రికారచయితలు చాలమంది దూషణను గావించుశక్తిని శ్లాఘనీయముగా నెంచుచుండిరనియు ఛటర్జీగారు చెప్పిరి.

ప్రజాహితవ్యవహారములలో సరసముగాను, నిష్పాక్షికముగాను విమర్శలు గావించుచున్నందుకు అమృతబజారు పత్రికా సంపాదకులగు శ్రీ తుషారకాంతిఘోషు గారు ఛటర్జీగారిని వేనోళ్ల పొగడిరి.

బొంబాయి, మే 24:—

చిల్లరను కూడబెట్టినందుకు బెల్గాము వాస్తవ్యుడు శ్రీ శాంతారామ్ శంకరుకాలఘట్టి అనువత్సరానికి 4 నెలల కఠినశిక్ష రు 500 జరిమానా విధింపబడెను.

కరాచీ, మే 24:—

ట్యూనిసియా విజయంతో మిత్రులు చాలామంది ఖయిదీలను వదలడానికి సింధు దొరతనంవారు నిశ్చయించారు. నాలుగు వందలమందిని యీ వారాంతంలోపునే వదులుతారనిన్ని చెరసాలల అధికారులు యింకుచురుకుగా యేర్పాటులను చేస్తున్నారనిన్ని తెలిసింది.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, మే 25:—		1-0 ౫o
పవరను 1-కి	(టోకు ధర)	61-0-0
పవరను 1-కి	(చిల్లర ధర)	61-4-0
పెట్లా బంగారు	(తులం)	85 8 0
గోల్డు మూసా తులము 1-కి		84 8-0
సీమ వెండి తులము 100-కి (రెడి)		130 0-0
వెండి తులం 1-కి		1-5 3